# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in


అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


సంపుటి: 01 | సంచిక: 260 | హైదరాబాద్ | గురువారం | 06-03-2025 | పేజీలు: 08 | వెల 4/-




కల్పనది ఆత్మహత్యాయత్నం

## కాదు

మనస్పర్థలతో నిద్ర పట్టకనే నిద్రమాత్రలు
ఓవర్ డోస్ కావడంతో అపస్మారకస్థితి
క్లారిటీ ఇచ్చిన పోలీసులు

02



## బీజేపీ విజయ కేతనం

**పరువు పోగొట్టుకున్న రేవంత్ రెడ్డి**

- భుజాల మీద మోసినా వద్దన్న పట్టభద్రులు
- ఎంత ప్రయత్నించినా తప్పని పరాజయం
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరె
- 2 సీట్లను కైవసం చేసుకున్న కమలం పార్టీ
- చక్రం తిప్పి గ్రాఫ్ పెంచుకున్న బండి సంజయ్
- వచ్చీరాగానే మీనాక్షికి ఎదురైన ఓటమి బహుమానం
- ప్రభుత్వంపై వ్యతిరేకతను చూపించిన మేధావులు
- మాకు కూడా నచ్చడంలేదన్న టీచర్లు
- ఆలోచనలో కాంగ్రెస్.. ఆందోళనలో రేవంత్
- సీఎం పదవి ఉంటుందా.. ఊడుతుందా..?

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):**

కరీంనగర్నిజామాబాద్మెదక్ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్కంఠ వీడింది. హోరాహోరీగా సాగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రక్రియలో విజయం అభ్యర్థులతో దోబూచులాడింది. 53 మంది అభ్యర్థుల ఎలిమినేషన్ తరువాత బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఆధిక్యంలో ఉన్నారు. ఆయనకు మొత్తం 78,635 ఓట్లు రాగా.. రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నరేంద్ రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. దీంతో అంజిరెడ్డిని విజేతగా ప్రకటించారు. రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కావడంతో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఎలిమినేట్ అయ్యారు. అప్పటికీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఆధిక్యంలో కొనసాగారు. కాగా, కోటా నిండకుండా ఫలితం ప్రకటించవద్దని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి.. కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. దీనిపై అధికారులతో కలెక్టర్ సంప్రదింపులు జరిపారు. నరేందర్ రెడ్డ అభ్యంతరాలపై జిల్లా ఎన్నికల

మిగతా 2వ పేజీలో

## రాహుల్ గాంధీకి రూ.200 ఫైన్



- కాంగ్రెస్ నేతకు న్యాయస్థానం జరిమానా
- సావర్కర్‌పై 2022లో చేసిన వ్యాఖ్యలే కారణం
- విచారణకు గైర్హాజరు కావడంపై కోర్టు ఆగ్రహం
- రిపీట్ అయితే నాన్ బెయిలబుల్ వారెంట్ ఇస్తాం
- హెచ్చరించిన యూపీ కోర్టు

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ జాతీయ నేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం జరిమానా విధించింది. 2022లో మహారాష్ట్రలో ఓ సమావేశంలో మాట్లాడుతూ.. వీర్ సావర్కర్‌పై చేసిన వ్యాఖ్యల తీవ్ర దుమారం రేపాయి. రాహుల్ వ్యాఖ్యలు సావర్కర్‌ను కించపరిచేలా ఉన్నాయంటూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ విచారణకు రాహుల్ గాంధీ వరుసగా గౌర్హాజరవుతున్నారు. పదేపదే విచారణకు గైర్హాజరవుతుండటంతో న్యాయస్థానం ఆయనకు జరిమానా విధించాలన్న నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా విధించింది. అపంతరం తదుపరి విచారణను ఏప్రిల్

మిగతా 2వ పేజీలో

మంత్రి కొండా సురేఖకు సోనియా

## ధన్యవాదాలు

ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను తనకు పంపినందుకు అభినందనలతో లేఖ

02





రేవంత్ రెడ్డికి చంద్రబాబును

## ప్రశ్నించే దమ్ముందా?

**అక్రమ ప్రాజెక్టులను ఆపగలిగే సత్తా ఉందా..**

చంద్రబాబు సీఎం కాగానే తెలంగాణకు చెందిన.. ప్రాజెక్టుల డీపీఆర్‌లు వాపస్ వస్తున్నాయి
మంత్రి ఉత్తమ్‌కు ధన్యవాదాలు
నా కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని.. రంగనాయక సాగర్‌లోకి విడుదల చేశారు
ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవాలి
లేదంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదు
మాజీ మంత్రి హరీశ్ రావు

02

## మాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాల్సిందే

సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఎన్నికల ఒప్పందాన్ని గుర్తుచేసిన సీపీఐ నాయకులు
సానుకూలంగానే స్పందించిన ముఖ్యమంత్రి



02

విలువైన భూములను

## అడ్డికిపావుశేరు అమ్ముతావా..?

**ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చావు**



- భూములను అమ్మితే గానీ ప్రభుత్వాన్ని నడపలేని దుస్థితి
- రేవంత్.. ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్ప
- తెలంగాణను హస్తం ఆగం చేసింది
- బిందు సేద్యం పోయి బిందె సేద్యం వచ్చింది
- మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను తీసుకొచ్చారంటూ ఆయన మండిపడ్డారు.

మిగతా 2వ పేజీలో

పవన్.. కార్పొరేటర్‌కు ఎక్కువ..

## ఎమ్మెల్యేకు తక్కువ

- ఆయన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు
- ఏపీ డిప్యూటీ సీఎంపై జగన్ తీవ్ర ఆగ్రహం

02



## మీనాక్షి సంచలన నిర్ణయం

- 3 కేటగిరీలుగా కాంగ్రెస్ నేతల విభజన
- నామినేటెడ్ పదవుల భర్తీల్లో..
- వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం

02

# కల్పనది ఆత్మహత్యాయత్నం కాదు

**మనస్పర్థలతో నిద్ర పట్టకనే నిద్రమాత్రలు**

**ఓవర్ డోస్ కావడంతో అపస్మారకస్థితి**

**క్లారిటీ ఇచ్చిన పోలీసులు**

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** సింగర్ కల్పనది ఆత్మహత్యాయత్నం కాదని, నిద్ర మాత్రలు ఓవర్ డోస్ కావడంతో ఆమె స్పృహ కోల్పోయారని పోలీసులు స్పష్టం చేశారు. మనస్పర్థల కారణంగా నిద్రపట్టలేదని, దాంతో ఏం చేయాలో దిక్కుతోచక ప్రిస్క్రైబ్‌డ్ నిద్ర మాత్రలను అధికంగా వేసుకున్నారు. అవి ఓవర్ డోస్ కావడంతో ఆమె స్పృహతప్పారని పోలీసులు.. బుధవారం అధికారికంగా ప్రకటించారు. ''తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేక్షం లేదని కల్పన చెప్పారు. తనకు, తన కుమార్తెకు జరిగిన వాగ్వాదంతో నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకున్నానని, దాని వల్లే ఇలా జరిగిందని ఆమె వివరించారు'' అని పోలీసులు తెలిపారు.

''సింగర్ కల్పన తన ఫ్యామిలీ తో ఎర్నాకుళం జిల్లా లో నివాసం ఉంటున్నారు. గత 5 సంవత్సరాల నుండి సింగర్ కల్పన ఆమె భర్త తో వర్టెక్స్ ప్రేవేలజే, నిజాంపేట్ రోడ్డు, కేపీహెచ్‌బీ, హైదరాబాద్ నందు 43 విల్లా నందు ఉంటున్నారు. మార్చ్ 3 న తన కూతురైన దయ ప్రసాద్ కి, తనకు మధ్య తన చదువు విషయములో తనని హైదరాబాద్ లో చదువుకోమని చెప్పగా, అందుకు ఆమె నిరాకరించి నందున మా ఇద్దరికీ మనస్పర్ధలు వచ్చినవి. మార్చ్ 4 న నేను ఎర్నాకుళం నుండి హైదరాబాద్ కి ఉదయం 11:45 గం. లకు ఎయిర్ పోర్ట్ నుండి ఇంటికి వచ్చే సరికి అందాజ 13:40 అయింది. తర్వాత ఎంత ప్రయత్నించిన నాకు నిద్ర పట్టకపోవడము తో (08) "ZOL Fresh" నిద్దర మాత్రాలను వేసుకున్నా. అయినా నాకు నిద్ర పట్టకపోవడంవతో తర్వాత ఇంకో (10) నిద్ర మాత్రలు వేసుకోవడముతో నేను అపస్మారక స్థితి కి వెళ్లిపోయాను. తరువాత ఏమిజరిగిందో నాకు తెలియదు. కల్పన భర్త ప్రసాద్, కల్పనకు ఎంత ఫోన్ చేసిన ఫోన్ స్పందించకపోవడంతో.. కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ కి ఫోన్ చేసి విషయం చెప్పిన భర్త. వారు డయల్ 100 కి ఫోన్ చేసి చెప్పగా, కేపీహెచ్‌బీ పోలీసులు కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ సహాయంతో తలుపులు తట్టగా ఎంతకూ తీయక పోవడముతో వెనుక వైపున ఉన్న కిచెన్ డోర్ ద్వారా లోపలికి ప్రవేశించి, బెడ్ రూమ్ లో అపస్మారక స్థితి లో ఉన్న కల్పనని , దగ్గరలోగల హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం ఆంబ్యులెన్స్ తరలించడము జరిగింది. ఉదయం కల్పన అపస్మారక స్థితి నుండి కొలుకొని పైన జరిగిన విషయాన్ని పోలీస్ వారికి తెలియజేయదమైనది. తను ఎటువంటి ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఇట్టి సంఘటన లో ఎవ్వరి ప్రమేయము లేదు. తనకు, తన కూతురి కి జరిగిన విషయములో నిద్ర పట్టక అదిక మొత్తం లో నిద్ర మాత్రలు వేసుకోవడము వలనే ఇలా జరిగింది అని తెలియజేయదమైనది'' అని పోలీసులు తెలిపారు.

# రాహుల్ గాంధీకి రూ.200 ఫైన్

( మొదటి పేజీ తరువాయి )

14కు వాయిదా వేసింది. ఆ రోజు కూడా విచారణకు రాకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది న్యాయస్థానం. అయితే 2022లో మహారాష్ట్రలో ఓ సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటీష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై నృపంద్ర కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్ గాంధీ తరపున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరై.. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే, పదే పదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం.. తదుపరి విచారణకు రాహుల్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంటు జారీ చేస్తామని హెచ్చరించింది.

# మాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాల్సిందే

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసి..**

**ఎన్నికల ఒప్పందాన్ని గుర్తుచేసిన సీపీఐ నాయకులు**

**సానుకూలంగానే స్పందించిన ముఖ్యమంత్రి**

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం)::** ఎమ్మెల్సీ సీట్లకు సంబంధించి సీపీఐ నాయకులు బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఒప్పందాన్ని గుర్తుచేశారు. ఈ మేరకు తమకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. అయితే, ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ అధిష్ఠానంతో మాట్లాడుతానంటూ వారితో పేర్కొన్నట్లు సీపీఐ నాయకులు తెలిపారు. రేవంత్ రెడ్డిని కలిసినవారిలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ ఉన్నారు.



# రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం

**ముగిసిన కేంద్ర కేబినెట్ మీటింగ్**

**రైతుల కోసం కొత్త ప్రోగ్రాం**



**నేషనల్ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఈ రోజు కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఉదయం పదకొండు గంటలకు ఈ సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా రైతులకు ఊరట కల్గించేలా ఈ మంత్రి వర్గం నిర్ణయాలు తీసుకుంది. విరాసత్ బి వికాస్ బి పథకం కింద పర్వత్ మాలలో భాగంగా తొలి ప్రాజెక్టుగా కేదార్‌నాథ్ రూప్ వే పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సోన్ ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకు 12.9 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణం కోసం 4.081 కోట్ల రూపాయలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉత్తరాఖండ్ లో హిమ కుండ్ సాహిబ్ రోప్ వే నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 12.4 కిలోమీటర్ల రోప్ వే కు 2.730 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. రైతు సంక్షేమం కోసం పశువుల ఆరోగ్యం కోసం క్రిటికల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ నిర్వహించనుంది.. ఇందు కోసం 3 880 కోట్ల రూపాయలను కేంద్ర క్యాబినెట్ కేటాయించింది. ఈ ప్రోగ్రాం కింద పశువులకు వ్యాక్సిన్ వేయడంతో పాటు, తక్కువ ధరకే మందులు అందించేందుకు పశు ఔషధ కేంద్రాల ఏర్పాటు చేయనుంది. ఈ పథకంలో భాగంగా.. టీకాలు వేయడం, నిఘా, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా పశువుల వ్యాధుల నివారణ, నియంత్రణలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. ఈ పథకం ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. రైతులకు ఉపాధిని సృష్టిస్తుంది. గ్రామీణ ప్రాంతంలో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది. వ్యాధుల భారం కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా చేస్తుంది.

# బీజేపీ విజయకేతనం

( మొదటి పేజీ తరువాయి )

అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆయనకు వివరణ ఇచ్చారు. దీంతో నరేందర్ రెడ్డి కౌంటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించడానికి కూడా ఆయన ఇష్టపడలేదు.

ఇదిలా ఉంటే.. కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని అందుకున్న విషయం విధితమే. ఈ రెండు స్థానాల్లోనూ కాంగ్రెస్ కు పరాజయం తప్పలేదు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అంతా తానే కలియ తిరిగారు. ఎస్ఎల్ బీసీ ప్రమాదం సంభవించి కార్మికులు చిక్కుకుపోయి ఉంటే ప్రమాదస్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించకుండా ప్రచారంలో పాల్గొంటున్నారంటూ ప్రతిపక్షాలు ఫైరయ్యాయి. అయినా కూడా రేవంత్ రెడ్డి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకే ప్రాధాన్యతనిస్తూ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను రంగంలోకి దించారు. రూ. కోట్ల రూపాయలను ఖర్చు చేశారని టాక్ వినిపిస్తోంది. కానీ, పట్టభద్రులు, టీచర్లు ఖరాకండిగా చెప్పేశారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను వారు ఓట్ల రూపంలో చూపించారు. అయితే, ఈ ఎన్నికల్లో తాను నిలబెట్టిన అభ్యర్థులు గెలుస్తారని రేవంత్ రెడ్డి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ, పట్టభద్రులైన మేధావులు సీఎం ఆశలను పటాపంచలు చేశారు. నల్లగొండ టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అయితే, కాంగ్రెస్ అభ్యర్థికి గతంలో ఎన్నడూ లేని విధంగా ఓట్లు రావడంతో అంతా ఆశ్చర్యపోయారు. ఈ ఎన్నికల్లో ఘోర పరాజయంతో రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది. అయితే, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను చక్కదిద్దేందుకని రాష్ట్రానికి వచ్చిన మీనాక్షి నటరాజన్ కు ఈ ఓటమి బహుమానంగా ఎదురయ్యింది. ఈ ఓటమిని పార్టీ రేవంత్ రెడ్డి ఖాతాలోనే పరిగణిస్తుందని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో రేవంత్ రెడ్డి సీఎం పీఠం కదలడం ఖాయమని చెబుతున్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డిని సీఎం పదవిని నుంచి పక్కకు జరిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న అధిష్ఠానానికి ఇదొక కారణంగా మిగులనుందని, రేవంత్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు

### గ్రాఫ్ పెంచుకున్న కమలం.. బండి

కమలం పార్టీ రాష్ట్రంలో క్రమంగా తన గ్రాఫ్ ను పెంచుకుంటోంది. బండి సంజయ్ అధ్యక్షుడిగా అయినప్పటి నుంచి కూడా పార్టీ బలోపేతమవుతూ వస్తోంది. తాజాగా జరిగిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు బాధ్యతలను కూడా కేంద్రమంత్రి బండి సంజయ్ కే పార్టీ అప్పజెప్పింది. అధిష్ఠానం అనుకున్న విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరించి అభ్యర్థులు విజయం సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దీంతో బండి సంజయ్ ఖాతాలో ఈ విజయాలు వచ్చి చేరాయి. దీంతో ఇటు పార్టీ గ్రాఫ్.. అటు బండి సంజయ్ గ్రాఫ్ మరింతగా పెరిగాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో తదుపరి రాజకీయాలను విశ్లేషకులు, ప్రజలు అంచనా వేస్తున్నారు. భవిష్యత్ లో కాంగ్రెస్ దుకాణం ఉండబోదని, ఏమున్నా బీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందంటున్నారు. వీరి మధ్యే టఫ్ పోటీ ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయంటున్నారు. తెలంగాణలో రాజకీయ భవిష్యత్ అంతా బీజేపీ, బీఆర్ఎస్ దేనని అంటున్నారు.



చేసినా ఇక వేటు తప్పదనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి ఎక్కడ పోతుందోననే ఆందోళనలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంకా టెన్షన్ టెన్షన్ పడుతున్నారంటూ అంతర్గతంగా చర్చ నడుస్తోంది.

**పార్టీకి జీవం పోసిన వ్యక్తిని పక్కకు జరిపి..**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి జీవన్ రెడ్డి పార్టీ అధికారంలో లేనప్పుడు పోటీ చేసి అత్యధిక మెజారిటీ గెలిచారు. దీంతో ఆ సమయంలో పార్టీకి జీవం పోసినట్లయ్యింది. ఆయనకు ప్రజల నుంచి మంచి గుర్తింపు ఉంది. ఈసారి కూడా తనకే టికెట్ వస్తుందని జీవన్ రెడ్డి భావించారు. కానీ, అనూహ్యంగా రేవంత్ రెడ్డి నరేందర్ రెడ్డికి ఇచ్చారు. ఆయన గతంలో పార్టీలో పని చేయకపోయినా టికెట్ ఇవ్వవడంతో అభ్యర్థికి గ్రౌండ్ స్థాయిలో ఎవరూ కూడా సహకరించలేదని, దీంతో రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా ఓటమి తప్పలేదని అంటున్నారు. ఈ ఓటమితో రేవంత్ రెడ్డి పరువుపోయిందని అంటున్నారు. ఉన్న సీటును కాపాడలేకపోయారంటున్నారు. ప్రజల్లో గుర్తింపు ఉన్న జీవన్ రెడ్డిని కాదన్నందుకు రేవంత్ కు ఇదొక గుణపాఠం అయ్యిందంటున్నారు. తనకు నచ్చిన నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ లైన్ తప్పుతూ ముందుకెళ్తున్న రేవంత్ పతనానికి ఈ ఎన్నికల ఫలితాలు ఆరంభమంటున్నారు.

# విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్ముతావా..?

(మొదటి పేజీ తరువాయి)

రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడంలేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారంటూ ఆయన సీరియస్ అయ్యారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కానీ ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

అదేవిధంగా సిరిసిల్లలో ఆయన పర్యటించారు. ఆత్మహత్య చేసుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన రైతు జెల్ల దేవయ్య కుటుంబసభ్యులను కలిసి ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..



కాళేశ్వరంపై కుట్రలు చేసి రాష్ట్రాన్ని కరువు కోరల్లోకి నెట్టి ఆకుపచ్చని తెలంగాణను హస్తం ఆగం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో చేను తడిపేందుకు చెలిమ నీళ్లు దిక్కయిందన్నారు. బిందు సేద్యం పోయి చివరికి బిందె సేద్యం చేసే పరిస్థితి తీసుకు వచ్చిందంటూ కేటీఆర్ విమర్శించారు. సాగునీళ్లు లేక, సాగు కొనసాగించలేక, అప్పుల పాలై ఆందోళనకు గురై అన్నదాతలకు ఆత్మహత్యలతో వెనకటి రోజులు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డికి చంద్రబాబును ప్రశ్నించే దమ్ముందా..?

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ పార్టీపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి మండిపడ్డారు. కాంగ్రెస్ చేతగానితనం, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బీజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నదన్నారు. రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదన్నారు. చంద్రబాబును ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అంటూ హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడారు.'తెలంగాణ నీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ ప్రాజెక్టులు కడితే.. రేవంత్ అసమర్ధత, చంద్రబాబు కుట్రలతో కేంద్రంలోని బీజేపీ ఆ ప్రాజెక్టుల డీపీఆర్‌లను వెనక్కి పంపింది. చంద్రబాబు 'కాళేశ్వరం మంచిది.. నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు ' అని అన్నారు. అయితే, 2018 జూన్ 13న చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలో 'కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నాం ' అని అన్నారు. కానీ ఇప్పుడు 'కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని ' అంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు.

ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచినా దాన్ని వ్యతిరేకిస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. పాలమూరు ఎత్తి పోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. చంద్రబాబు సీఎం కాగానే తెలంగాణకు చెందిన ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్‌లు కేంద్రం నుంచి వాపస్ వస్తున్నాయి. రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం, చంద్రబాబు కేంద్రంలో తన పలుకుబడి ఉపయోగించి డీపీఆర్‌లు వాపస్ వచ్చేలా చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి బీజేపీని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి, దమ్ము లేదు. చంద్రబాబును ఎదిరించి ప్రాజెక్టులు సాధించి, అక్రమ ప్రాజెక్టులను ఆపగలిగే సత్తా రేవంత్ రెడ్డికి ఉందా? అంటూ హరీశ్‌రావు సవాల్ విసిరారు.



**మంత్రి ఉత్తమ్ కు ధన్యవాదాలు**

అదేవిధంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీమంత్రి హరీశ్ రావు ధన్యవాదాలు తెలిపారు. తాను అడిగిన వెంటనే నీటిని విడుదల చేశారంటూ అభినందనలు తెలిపారు. బుధవారం సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రంగనాయక సాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలన్నారు. దీంతో సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగవుతుందన్నారు. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బందిపడుతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి ఒక టీఎంసీ నీటిని రంగనాయక సాగర్‌కు విడుదల చేశారన్నారు. అనంతరం కాంగ్రెస్ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవాలన్నారు. లేదంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదన్నారు.

# మీనాక్షి సంచలన నిర్ణయం

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** పార్టీని గాడిలో పెట్టేందుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ వరుస సమీక్షలు చేస్తున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా పార్టీ నేతలతో ఆమె విడివిడిగా సమావేశమతున్నారు. పార్టీ లైన్ తప్పిన నేతలకు సీరియస్ వార్నింగులు కూడా ఇస్తున్నారు. అసంతృప్తులకు సర్ధిచెబుతున్నారు. అయితే, తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ పదవులపై కసరత్తు ప్రారంభించిన ఆమె.. పార్టీలో నేతలను మూడు కేటగిరీలుగా విభజించారు. మొదటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉన్న వాళ్లను ఒక గ్రూపు, ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చినవారిని రెండో గ్రూపు, అధికారంలోకి వచ్చాక పార్టీలోకి వచ్చినవారిని మూడో గ్రూప్‌గా విభజించారు. నామినేటెడ్ పదవులు, పార్టీ పదవుల భర్తీ విషయంలో ఈ కేటగిరీల వారీగా వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారని తెలుస్తోంది. అయితే, పార్టీలో ఆది నుంచి ఉన్నవారికి పదవుల విషయంలో మీనాక్షి సుముఖత వ్యక్తం చేస్తున్నారంటా. ఇదిలా ఉంటే.. బుధవారం గాంధీభవన్ లో ఆదిలాబాద్ కాంగ్రెస్ నేతలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలకు ఆమె వార్నింగ్ ఇచ్చారంటా. తమకు అన్నీ విషయాలు తెలుసనీ.. ఇంకా నటించొద్దని, ఇక నుంచి పార్టీ కోసం పనిచేయాలని ఆమె ఆ నేతలకు సూచించినట్లు తెలుస్తోంది.

# పవన్.. కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ

**ఆయన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు**

**ఏపీ డిప్యూటీ సీఎంపై జగన్ తీవ్ర ఆగ్రహం**



**ఏపీ బ్యూరోమార్చి 05(ప్రజాక్షేత్రం):** ప్రతిపక్ష హోదా విషయమై ఏపీలో కూటమి పార్టీలు, వైసీపీ మధ్య రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. అసెంబ్లీలో నేతలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై జగన్ స్పందించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తామంటూ పవన్ కల్యాణ్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. అధికార పార్టీ మీదే.. ప్రతిపక్ష పార్టీ మీదే.. ఇదేమైనా డబుల్ యాక్షనా? అని జగన్ నిలదీశారు. పవన్ కల్యాణ్.. కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అంటూ జగన్ ఎద్దేవా చేశారు. ఆయన జీవితంలో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యే అయ్యారంటూ పవన్ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంత్రి కొండా సురేఖకు సోనియా ధన్యవాదాలు

**ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను..**

**తనకు పంపినందుకు అభినందనలతో లేఖ**

**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ లేఖ రాశారు. కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి మహా కుంబాభిషేకం ఘనంగా నిర్వహించినందుకు మంత్రిని సోనియా ప్రశంసించారు. 42 సంవత్సరాల తరువాత ప్రత్యేక చొరవ తీసుకొని మహా కుంబాభిషేకం నిర్వహించడం హర్షణీయం అన్నారు. తనకు ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను పంపించిందుకు కొండా సురేఖకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనకి కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి స్థల విశిష్టతను తెలియజేసినందుకు కొండా సురేఖను అభినందించారు.



# కుప్పంలో ప్రేమ జంటపై దాడి

**నలుగురిపై కత్తితో దాడి చేసిన అమ్మాయి తండ్రి**

**పంచాయతీ అని పిలిచి దాడి**



**తెలంగాణ బ్యూరో మార్చి 05(ప్రజాక్షేత్రం):** కుప్పంలో ప్రేమ వివాహం చేసుకున్న జంటపై అమ్మాయి తండ్రి కత్తితో దాడి చేశారు. అడ్డుకున్న మరో ఇద్దరిపైనా దాడికి పాల్పడ్డాడు. పెద్దల సమక్షంలో రాజీ పంచాయతీ అంటూ పిలిచి నలుగురిపై విచక్షణరహితంగా కత్తితో దాడి చేశారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కత్తి కడుపులో ఇరుక్కుపోయింది. బాధితులను గుడుపల్లి మండలం అగరం గ్రామానికి చెందిన చంద్రశేఖర్, రమేశ్, కౌసల్య, సీతారామప్పగా గుర్తించారు. వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# సెప్టిక్ ట్యాంకర్ లో అక్రమంగా తరలిస్తున్న 205 కేజీల గంజాయి సీజ్......

**పటాన్ చెరు మార్చి 05(ప్రజాక్షేత్రం):**సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనంలో గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేయగా పారిపోతున్న ఫైనాన్సర్ ను కామారెడ్డి జిల్లా పిట్లం సమీపంలో ఎస్ఓటీ అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జె.హరికిషన్ వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 2 వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానంతో సెప్టిక్ ట్యాంకర్ క్లీనర్ లో చెకింగ్ చేయగా 205 కిలోల గంజాయి పొట్లాలు బయటపడ్డాయి. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న భీం సింగ్, దీపక్ నాగ్ నాథ్ అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించామని చెప్పారు. గంజాయి విలువ సుమారు కోటి రెండు లక్షలు ఉంటుందన్నారు. చాకచక్యంతో పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్న సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ టీంను అభినందించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణెమ్మ, సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్ఐ హన్మంత్, సిబ్బంది అరుణ్ జ్యోతి, రాజేష్, అంజిరెడ్డి, శివ, తదితరులు ఉన్నారు.



## పాఠశాలకు తాళం.. టీచర్‌ను సస్పెండ్ చేయాలని విద్యార్థుల డిమాండ్



**హైదరాబాద్ మార్చి 05(ప్రజాక్షేత్రం):**పెద్దపల్లి మండలం నిట్టూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం పాఠశాల ముందు ఉపాధ్యాయుడు శంకరయ్యను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు తాళం వేసి ఆందోళన చేపట్టారు. పాఠశాలలోని ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఇతర ఉపాధ్యాయులకు ఇబ్బంది పెడుతున్న శంకరయ్యను సస్పెండ్ చేయాలని వారు అధికారులను కోరారు. శంకరయ్య వల్ల ఇతర ఉపాధ్యాయులు సరిగ్గా బోధించలేకపోతున్నారని విద్యార్థులు తెలిపారు. ఇతర ఉపాధ్యాయులపై తప్పుడు ప్రచారం చేయడానికి శంకరయ్య విద్యార్థులకు డబ్బు అందించినట్లు ఆరోపణలున్నాయి. తోటి ఉపాధ్యాయులను కుల పేర్లు పెట్టి దుర్భాషలాడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు.

## కాలువ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి

నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



**ఇల్లంతకుంట మార్చి 05(ప్రజాక్షేత్రం):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపురం గ్రామంలో రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు చేరడం జరిగింది. కాళేశ్వరం ప్యాకేజీ లేవు 11/6 కాలువ నిర్మాణంలో భాగంగా భూసేకరణ చేసి నిర్లక్ష్యంగా విడిచిపెట్టడం మూలంగా ఇల్లంతకుంట మండలంలోని నాలుగు గ్రామాలు మరియు తంగళ్లపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల రైతులకు నీరు వస్తుంది ఈ కాలువ నిర్మాణం పూర్తి చేసినట్లయితే ఈ 12 గ్రామాల్లోని సుమారుగా 9500 ఎకరాల వ్యవసాయ భూమి సస్యశ్యామలమవుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్యాకేజీ లో భాగంగా రైతులకు సంఘీభావం తెలిపి తన యొక్క సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగినది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారికి కాళేశ్వరం ప్యాకేజీ 11/6 ప్యాకేజ్ నిర్మాణ పనులకు వెంటనే పూర్తి చేసి ఈ సగటు రైతులను ఆదుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు పలు గ్రామాల రైతులు సందర్శించి తమ యొక్క గోడును గత ప్రభుత్వంలో కేసీఆర్ చూసి చూడనట్టుగా వ్యవహరించడం జరిగింది.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దటవేసే ధోరణిని అవలంభిస్తున్నరు. కావున ఇప్పటికయినా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వానికీ ఇట్టి సమస్యను వివరించి ప్యాకేజీ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. భూసేకరణ పూర్తి స్థాయిలో చేసిన కూడా బాధిత రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక 3 కోట్ల రూపాయలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి నిర్మాణ పనులు ముమ్మరం చేయాలని కోరారు. రంగనాయక సాగర్ నుండి ఈ కాలువ పూర్తి అయితే 12 గ్రామాల రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి చాలా ప్రయోజనం కలుగుతుందన్నారు.ఈ కాలువ సమస్య రెండు నియోజకవర్గాలకు సంబంధించిన వ్యవస్థ గా తయారైంది ఎందుకంటే ఇప్పటివరకు మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు సిరిసిల్లా ఎమ్మెల్యే బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు గాని ఎలాంటి స్పందన లేదు. ఇలాగే వ్యవహరిస్తే రానున్న కాలంలో రైతుల పక్షాన భాజపా పూర్తి స్థాయిలో మద్దతుగా రోడ్లపై బైఠాయించి రైతుల యొక్క గోడును తెలియపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షుడు కాసుగంటి రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ మరియు తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు, ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, బిజెపి నాయకులు కార్తీక్ రెడ్డి సంధవేని రాజు నరేష్, గాదె మధుసూదన్, కరికే నవీన్, అమ్ముల అశోక్, జంగిటి మోహన్ మరియు ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బౌద్ధ స్తూపం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి మంజూరైన నిధులతో పనులు చేపట్టాలి

అదనపు కలెక్టర్ కు వినతి



**ఖమ్మం ప్రతినిధి మార్చి 05(ప్రజాక్షేత్రం)** ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అలాగే బౌద్ధ బిక్షవులు వచ్చినప్పుడు బస చేయడానికి కావలసిన గదులు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలనీ ఇప్పటివరకు పెండింగ్ లో వున్న లక్షల రూపాయల విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి బౌద్ధ బిక్కు బుద్ధిస్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బిక్కు సద్ధా రక్కితః,బిక్కు ప్రజ్ఞానంద విజ్ఞప్తి చేశారు.కలెక్టరేట్లో బుధవారం అధనం కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులను,ఖమ్మం జిల్లా కలెక్టర్ ను, రాజకీయ నాయకులను,అనేక సార్లు కలిసి విన్నవించిన గాని పట్టించుకోవడం లేకపోగా.బౌద్ధ స్తూపం అభివృద్ధి కొరకు 2.5 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినాగాని ఇంతవరకు అభివృద్ధి పనులు ప్రారంభించలేదని తెలిపారు. బౌద్ధ స్తూప అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 15 నుండి జరిగే భీమ్ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసకలు నందిగామ రాజ్ కుమార్ దగ్గుపాటి రమాదేవి, ఈథయ్య,స్వేరోస్ శ్రీకాంత్, గద్దల ప్రవీణ్, కొమ్ము రవి, అక్బర్, సాయి, శ్రవణ్, వాసు, సందీప్, యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ బహుజనులు బౌద్ధ ఉపాసకలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి పునాది వేసిందే నేనే.. తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్ మార్చి 05(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకి పునాది వేసింది తానే అని మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఇందుకు కారణం రేవంత్ రెడ్డినే అని ఆరోపించారు. రేవంత్ విధానాల వల్ల ప్రజలు విసిగిపోతున్నారని మల్లన్న పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పరోక్షంగా బీజేపీ పార్టీకి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు, రేవంత్ రెడ్డి సిట్టింగ్ మల్కాజ్‌గిరి రెండు సీట్లల్లో కావాలని కాంగ్రెస్ పార్టీని ఓడించాడు. ఒక వేళ రేవంత్ రెడ్డి బలంగా ప్రచారం చేసి ఉంటే.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాకపోయేది అని పేర్కొన్నారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకొచ్చిందో రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డినే కారణమని ఎమ్మెల్సీ మల్లన్న ఆరోపించారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందన్నారు. ఒక పని చేస్తే తరతరాలు మన పేరు గుర్తుండాలి.. రేవంత్ రెడ్డి పని చేస్తే తోటి మంత్రులే ఆయన పేరు మర్చిపోతున్నారు అని తీన్మార్ మల్లన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి విలన్ కాబట్టే విలన్ అని అంటున్నారు అని మల్లన్న చెప్పారు. నువ్వు చేసిన కులగణన సర్వే తప్పు అని నేను నిరూపిస్తా, చర్చకు సిద్ధమా..? అని రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సవాల్ విసిరారు.

## సమాయపాలన పాటించాని డాక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 05(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా పరిధిలోని, చందనవెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో, డాక్టర్ విధులకు సకాలంలో హాజరు కాకుండా యదేచ్ఛగా విధులు నిర్వర్తిస్తున్నారని, పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం లేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. డాక్టర్ చేయవలసిన పనులు క్రింది స్థాయి స్సిబ్బంది మాత్రమే వైద్యం చేస్తున్నారు. ఇక డాక్టర్ పరిస్థితి ఎప్పుడు చూసినా కుర్చీ ఖాళీగానే ఉంటుంది. ఈ విషయమై మంగళవారం చందన్ వెల్లి, ఆసుపత్రిలో ఉన్న సిబ్బందిని అడగగా...డాక్టర్కు, క్యాంపులో పని ఉందని, అందువల్ల ఆయన వెళ్ళిపోయాడని సమాధానం ఇచ్చారు. చందనవెల్లి, దాని అనుబంద గ్రామాలైన, సుమారు పది పదిహేను వరకు ఉంటాయి. కానీ కింది స్థాయి సిబ్బంది. మాత్రమే వచ్చిన వైద్యులకు ఎంతో కొంత వైద్యం అందించి వారి ఇండ్లకు పంపిస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రతిరోజు చంద్రవెల్లి ఆస్పత్రికి మారుమూల గ్రామాల ప్రజలు వారి వారి రోగాల నిమిత్తం, వస్తున్నప్పటికీ, బిపి చూడకుండానే టాబ్లెట్లు ఇచ్చి వారి వారి గ్రామాలకు పంపిస్తున్నారు. ఉదయం సిబ్బంది. 7 గంటలకు రావాల్సి ఉండగా చందన వెల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేసరికి 10 నుండి, 11 గంటల సమయం పడుతుందని పేషంట్లకు వైద్యం చేయడానికి సమయం సరిపోదని, రేపు రావాలని, లేనిచో, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి కి, లేదంటే డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్ళమని సిబ్బంది చెప్పడంతో డాక్టర్లపై పేషెంట్స్, అదేవిధంగా రోగులు దిక్కుతోచక ఏం చేయా విమర్శలు కురిపిస్తున్నారని, ఎటువంటి సహాయంతో తోచక వారి గ్రామాలకు సిబ్బంది వెళ్ళిపోతున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.




**డాక్టర్ గారు మీ అడ్రస్ ఎక్కడ?**

చందనవెల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, దాని అనుబంధ గ్రామాలు సుమారు, 10 నుండి 15 గంటల సమయం వరకు డాక్టర్, సిబ్బంది రారని జ్యూమర్ సెల్ అనేకంగా ఉన్నాయి. ప్రతిరోజు డాక్టర్ వైద్యం పేషెంట్లకు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ పేషెంట్లకు ఏమాత్రం తగినంత సేవలు, చేసే డాక్టర్ కనబడటం లేదని, చందన వెల్లి దాని మారుమూల గ్రామాల ప్రజలు, మాత్రం డాక్టర్ పై విమర్శలు కురిపిస్తున్నారు. తగినంత సేవలు చేసిన సిబ్బందిపై చందనవెల్లి దాన్ని మారముల గ్రామాల ప్రజలు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ ఏదో ఒక ఇంజక్షన్ ఇచ్చి కాలం వెల్లదీస్తున్నారు. రోజుకు తగినన్ని పండ్లూ తినాలని చెప్పుతూ కాలం వెలదీస్తున్నారు.

**పాత సిబ్బందిని మార్చేది ఎప్పుడు?**

చందనవెల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నుండి విధులు నిర్వహిస్తున్నటువంటి ఏఎన్ఎంలు వారి ఇష్ట రాజ్యంగా ప్రకటిస్తున్నారు, పేషెంట్ వచ్చినప్పుడు వారికి చూడవలసిన ఏఎన్ఎం, చూడక వారి క్రింది స్థాయి సిబ్బంది చే వైద్య సేవలు చేపిస్తున్నట్లు రోగులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా రాతి సమయాల్లో డెలివరీ నిమిత్త చందనవెల్లి ఆసుపత్రికి రోగులు వస్తున్నప్పటికీ ఏఎన్ఎంలు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు రేపే తేస్తున్నాయి, ఇప్పటికైనా పాత సిబ్బందిని బదిలీ చేయకుంటేతప్ప అప్పటివరకు పేదలకు, వైద్యం అందకుండా ఉందని అటువంటప్పుడు, జిల్లా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత జిల్లా అధికారులపై ఉంటుందని చందనవెల్లి దాని మారుమూల గ్రామాల ప్రజలు, అధికారులపై తీవ్ర ధ్వజమెత్తుతున్నారు.

## కేసుల రాజీ కోసమే లోక్ అదాలత్

కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

బషీరాబాద్ ఎస్ఐ శంకర్ వెల్లడి.

**బషీరాబాద్ మార్చి 5(ప్రజాక్షేత్రం):** కేసుల రాజీకి లోక్ అదాలత్ మంచి పరిష్కార వేదిక అని బషీరాబాద్ ఎస్సై శంకర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 8న తాండూరు మున్సిఫ్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాగా కేసులను రాజీ కుదుర్చుకోవాలి అని అనుకునే కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 8వ తారీఖు జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నారు. కాబట్టి కక్ష దారులు ఎవరన్నా ఉంటే రాజి పడడానికి లోక అదాలత్ చక్కటి వేదిక అని స్పష్టం చేశారు.కాగా గొడవ పడితే అందులో ఎవరో ఒక్కరే గెలుస్తారు, కానీ రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు అంటూ తనదైన శైలిలో చమత్కరించారు.




## హస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ఆర్థిక సాయం



**గండిపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన స్నేహితులు శివ కుమార్ కు ఆర్థిక సహాయాన్ని.. జయ బాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ కుమార్ కు చెక్కును అందజేశారు. మానవత్వంతో విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ ఉదయ్ కుమార్ వారికి ఆర్థిక సహాయం అందించారు.

## ఘనంగా తొండ యాదయ్య జన్మదిన వేడుకలు



**శంకర్ పల్లి మార్చి 05(ప్రజాక్షేత్రం):**గోపులారం గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత తొండ యాదయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు బయాన్న, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి పాల్గొన్ని కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భీమేష్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సి ఐ



**దమ్మపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలయ్యాయి. పట్టణంలో విద్యార్థులందరూ సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరవుతున్నారు. ఈ క్రమంలో ఓ దివ్యంగా విద్యార్థి పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు లేట్ అవగా అతన్ని గమనించిన సిఐ బత్తుల సత్యనారాయణ వెంటనే ఓ స్కూటీ పై కూర్చోపెట్టి సమయానికి కేంద్రానికి తీసుకు వెళ్ళెల చర్యలు తీసుకున్నారు. మానవత్వం చాటుకున్న సిఐని పలువురు అభినందించారు.

## అశ్వారావుపేట కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే జారే

**దమ్మపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** అశ్వారావుపేట మండలం సున్నంబట్టి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ నిర్వహించారు. ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో 8,9,10వ తరగతి చదువే విద్యార్థులకు ఈ ప్రోగ్రాం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రా లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి తన పాట ద్వారా విద్యార్థులకు ఉత్సాహం నెలకొల్పారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఉండాలని సూచించారు.



# సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ నుంచి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు గంగా హారతి ఇచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ సరిహద్దు నందు గల సీతారామ ప్రాజెక్ట్ మెయిన్ కెనాల్ నుండి రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి నీటిని విడుదల చేసి గంగా హారతితో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తున్నామన్నారు. సాగర్ జలాలతో పాటు గోదావరి జలాలతో రైతులు రెండు పంటలు సాగు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ నిండక గతంలో సాగు నీటికి రైతులు ఇబ్బందులు పడేవారని ఇప్పుడు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన చెప్పారు. ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం అని ఆయన అన్నారు. గోదావరి జలాలను ఇంత త్వరగా వైరా రిజర్వాయర్



కు తీసుకొచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్లపై ఎందుకు చర్యలు తీసుకోరు..?

## కాంగ్రెస్ పార్టీపై సంచలన ఆరోపణలు చేసిన మధుయాష్కీ గౌడ్



**హైదరాబాద్ మార్చి 05(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పార్టీ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పార్టీ లోని క్రమశిక్షణ అంశంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెడ్డి, అగ్ర వర్ణ నేతలు క్రమశిక్షణ ఉల్లంఘనలకు పాల్పడినా, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరని మధుయాష్కీ ఆరోపించారు. "కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నా రెడ్డే స్వయంగా క్రమశిక్షణ తప్పారు. ఆయన తన సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశారు. మరి ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఎందుకు జరగలేదు?" అని ఆయన ప్రశ్నించారు.

**బీసీ నేతలకు అన్యాయం!**

కుల గణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించినా, ఆ సమావేశానికి బీసీ నేతల ప్రాధాన్యత లేకపోవడం తమను తీవ్రంగా కలిచివేసిందని మధుయాష్కీ పేర్కొన్నారు. "జానా రెడ్డి, కేశవరావులను ఆ మీటింగ్‌కు ఆహ్వానించారు. కానీ బీసీ నేత అయిన నన్ను పిలవలేదు. ఇది బీసీలను కించపరిచే చర్య" అని ఆయన విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరింత లోతుగా బయటపడుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రోజారాణికి అండగా వాసుపల్లి రూ.10,000 ఆర్థిక సాయం

- కూటమిదంతా ఫెయిల్యూర్ పాలన
- టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు తమదని చెప్పుకోవడం సిగ్గుచేటు
- దక్షిణ వైసీపీ సమన్వయకర్త గణేష్ కుమార్



**విశాఖపట్నం,మార్చి 5(ప్రజాక్షేత్రం):** విశాఖ జిల్లా ఫైర్ బ్రాండ్ రోజాగా పిలవబడే వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రోజా రాణి కి వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. సోషల్ మీడియా లో జరగుతున్న దుష్ప్రచారంపై వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రోజారాణి తన గోడును వైఎస్ఆర్సిపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి విన్నవించుకున్నారు. అశీలమెట్ట కార్యాలయంలో బుధవారం ఉదయం వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నేతలపై కక్షపూరితంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారన్నారు. రోజా రాణిపై అనుచిత వ్యాఖ్యలతోపాటు,మహిళా అని చూడకుండా న్యూడ్ ఫోటోలు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు.అధికారంలో ఉన్న మైకంలో ఎవరైనా సరే నాయకులు మాట్లాడతారని, దానిని కక్షపూరితంగా వ్యవహరించి ఈ విధంగా దిగజారడం సిగ్గుచేటు అన్నారు.రాజకీయంలో అందరూ డబ్బులు ఉన్నవాళ్లే రారని,నాయకత్వ లక్షణాలు ఉన్నవాళ్లు ప్రజాసేవకే వస్తారన్నారు.నిజమైన ప్రజాసేవకే వచ్చిన తమ నేతలకు పార్టీతోపాటు తాను ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లోనే తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత మొదలయ్యిందో తేలిపోయిందన్నారు.దానిని కప్పిపుచ్చుకోవడానికి జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూడా గెలిచిన అభ్యర్థి కూడా తమ మద్దతు వల్లే గెలిచారని కూటమి నేతలు ప్రగల్బాలు పలకడం హాస్యాస్పదమన్నారు. అధికారం ఉందని ప్రజల పక్షాన నిలబడుతున్న వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు అరెస్టులకు పూనుకుంటున్నారని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా ప్రజల సమస్యలు,సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు.కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకలబత్తుల ప్రసాద్,29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబుత్తుల రమేష్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, భాను, సౌత్ యువజన విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్,సోషల్ మీడియా అధ్యక్షులు భేవర మహేష్, కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు,మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు అప్పారావు,చింతకాయల వాసు,రామరాజు,చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అడ్రస్ లేని ఫుడ్ ఇన్స్పెక్టర్..

## ఎక్స్పైరీ వస్తువులు అంటగడుతున్న వైనం.

## అనారోగ్యం పాలవుతున్న ప్రజలు.

**మాడుగులపల్లి మార్చి 5(ప్రజాక్షేత్రం):** మండలంలోని ప్రజల వినియోగిస్తున్న వస్తువుల నాణ్యత ప్రమాణాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన సంబంధిత అధికారి అడ్రస్ ఎక్కడో అర్థం కాని పరిస్థితి.. కనీసం నెలలో ఒకసారైనా షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు అటువైపుగా కన్నెత్తి చూడడం లేదు. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తున్నది. కిరాణా షాపులు, సూపర్ మార్కెట్ లు, తినుబండారాల బండ్లు, చిరుధాన్యాలు లతోపాటు రోజు ప్రజలు వినియోగించే పప్పులు ఇలా పలు రకాల వస్తువుల నాణ్యత ప్రమాణాలను కొంతమంది వ్యాపారులు పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనేక రకాల వస్తువులు ఎక్స్పైరీ డేట్ అయిపోయినా కొంతమంది వ్యాపారులు నిత్యం అమ్ముతున్నారు. కొన్ని బేకరీ షాపులు అయితే మరి దారుణం. చిన్నపిల్లలు ఇష్టంగా తినే పఫ్స్, బర్గర్లను వేడి చేసి అమ్ముతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే కాకుండా ఆ షాపుల్లో దొరికే స్వీట్స్, చాక్లెట్ లాంటివి కూడా ఎక్స్పైరీ అయిపోయిన వాటిని అంటగడుతున్నారు. అయితే వస్తువులను అందరికీ అమ్మడం లేదు. కేవలం అమాయకులైన జనాలకు, చదువురాని పల్లెటూరి ప్రజలకు తెలివిగా అమ్ముతూ డబ్బులు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆహార పదార్థాల పట్ల అవగాహన ఉన్నవారు ఎక్స్పైరీ డేట్ గమనించి యజమానిని నిలదీస్తే సారీ, మేము డేట్ చూసుకోలేదు అని వాటిని మార్చి ఇస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఒకవేళ వారి సమాధానాలకు తృప్తి చెందకుండా వినియోగదారులు నిలదీస్తే వారిపై దౌర్జన్యం చేస్తూ పోలీస్ కేసులు సైతం పెడుతున్నారు. ఇలాంటి సంఘటనలు మండలంలో అనేకసార్లు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఎందుకీ నిర్లక్ష్యం.. ప్రజలు




నిత్యం తినే ఆహార పదార్థాలు, తినుబందారాలు, చిరుధాన్యాలు, మాంసాహార, బేకరీ వస్తువుల దుకాణాలను తనిఖీ చేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎందుకీ నిర్లక్ష్యం వహిస్తున్నారనే ప్రశ్నకు సమాధానం దొరకని స్థితి. నెలవారి మామూలు తీసుకొని జిల్లా కార్యాలయాలకు పరిమితమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని అధికారులకు నెలవారి జీతాలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కొంత అవగాహన ఉన్న వినియోగదారులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తే తప్పకుండా తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడం తప్ప మరేమీ పని జరగడం లేదు. పైగా ఫిర్యాదు వచ్చిన సంబంధిత షాప్ యజమానికి ఫుడ్ సేఫ్టీ అధికారులే ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని అంతా నేను చూసుకుంటానని హామీ ఇస్తున్నట్లు సమాచారం. వచ్చిన ఫిర్యాదులపై యజమానులు ఎలా వ్యవహరించాలో కూడ పలు సూచనలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల తీరుతో వినియోగదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారడమే కాకుండా అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. సరిగా సిబ్బంది లేని మూలంగా శాఖ పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పడం కోసం మెరుపు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జరుగుతున్న తతంగంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కేసుల రాజీ కోసమే లోక్ అదాలత్

## రాజి మార్గమే రాజమార్గం

## కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడి





**పెద్దేముల్ మార్చి 5(ప్రజాక్షేత్రం):** కేసుల రాజీకి లోక్ అదాలత్ మంచి పరిష్కార వేదిక అని పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 8న తాండూరు మున్సిఫ్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాగా కేసులను రాజీ కుదుర్చుకోవాలి అని అనుకునే కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాబట్టి కక్ష దారులు ఎవరన్నా ఉంటే రాజి పడడానికి లోక అదాలత్ ఓ చక్కటి వేదిక అని స్పష్టం చేశారు.కాగా గొడవ పడితే అందులో ఎవరో ఒక్కరే గెలుస్తారు, కానీ రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు రాజి మార్గమే రాజ మార్గము అంటూ స్పష్టీకరించారు.

**లోక్ అదాలత్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం:**

ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు బడినట్లైతే, అలాంటి వారికి కూడా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అలాంటివారు కూడ ఈనెల 8వ తారీక్ న నిర్వహించబోయే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

# గుండె పోటుతో ఉపాధ్యాయురాలు మృతి



**దమ్మపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కిరణ్మయి అనే మహిళ గుండె పోటుతో మరణించింది.కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆకస్మిక మరణం పొందారు. గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై సెలవులలో ఉండటం జరిగింది.

# ఆసక్తికరంగా సాగిన వైజ్ఞానిక ప్రదర్శన

## జడ్పీహెచ్ఎస్ గొట్టిగ ఖుర్దు పాఠశాల లో నిర్వహణ

## కాంప్లెక్స్ లోని వివిధ పాఠశాలలు పాల్గొన్నాయి.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బహుమతుల ప్రధానం.

**బషీరాబాద్ మార్చ్ 5 (ప్రజాక్షేత్రం)** బషీరాబాద్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ గొట్టిగ ఖుర్దు పాఠశాలలో బుధవారము వైజ్ఞానిక ప్రదర్శన ఉత్సవాలు ఆసక్తికరంగా సాగాయి. విద్యార్థులు తము ఎంచుకున్న సైన్స్ సంబంధిత ప్రాజెక్టులు ప్రిపేర్ చేసుకొని ప్రదర్శించారు. వివిధ పాఠశాలల సైన్స్ టీచర్ల బృందం పాల్గొని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందించారు. అందులో భాగంగా నీరు శుద్ధి చేసే ప్రక్రియకి సంబంధించి ప్రాజెక్టు ఎంపీపీఎస్ కుప్పన్ కోట్ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి లభించగా, భూమి ఏ విధంగా కాలుష్యానికి గురవుతుంది భూమిని ఏ విధంగా కాపాడుకోవాలి అని చక్కగా వివరించిన ఎంపీపీఎస్ కంసంపల్లి మక్త పాఠశాల విద్యార్థులకు ద్వితీయ బహుమతి లభించింది. తృతీయ బహుమతి కి గాను భూమి పొరల్లో నుంచి బండలను తొలగించే (మైనింగ్) విధానం వలన భూమికి జరిగే నష్టాలను మరియు మైనింగ్ పై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధి స్థితిగతులు వారికి ఇతర రంగాల వైపు మళ్ళించడానికి ప్రభుత్వాలు ఎలాంటి ప్రోత్సాహకాలు అందించాలని చాలా చక్కగా వివరించిన ఎంపీపీఎస్ కొర్విచేడ్ గని పాఠశాల విద్యార్థులను ఎంపిక చేశారు. మిగతా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు కూడా ఎంతో ఆసక్తిని కలిగించాయి. విద్యార్థులు కనబరిచిన ఈ ప్రతిభ వెనకాల ఉపాధ్యాయుల కృషి మెచ్చుకోదగినదని వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ ప్రదర్శన అనంతరం కార్యక్రమానికి సంబంధించి వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ...విజ్ఞాన శాస్త్రాన్ని నిత్యజీవితంలో జరిగే సంఘటనలకి అనువర్తింప చేసుకొని చదవాలని అలా చదవడం ద్వారా విద్యార్థులు మర్చిపోకుండా ఉండగలుగుతారని, సమాజంలో మూఢనమ్మకాలను తొలగించాలంటే విజ్ఞాన శాస్త్రాన్ని అర్థం చేసుకొని చదవాలని, ఇలాంటి ప్రదర్శనల ద్వారా మూఢనమ్మకాలను తొలగించి వాస్తవాల వైపు సమాజాన్ని నడిపించడం జరుగుతుందని వివరించారు. సైన్స్ కు సంబంధించి రోజుకు ఒక కొత్త విషయం తెలుస్తున్నప్పటికీ కూడా ఈ సమాజంలో ఇంకా మూఢనమ్మకాలు కొనసాగుతుండడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూఢనమ్మకాలను సమాజం నుంచి తొలగించాలంటే విద్యార్థులు బాగా చదివి, మూఢనమ్మకాలను తొలగించే దిశగా సాగాలని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. క్రమం తప్పకుండా పాఠశాలకి హాజరవుతూ సైన్స్ సంబంధిత అంశాలపై పట్టు సాధించి శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, భారత దేశ మేధస్సును ప్రపంచ దేశాలకు తెలియజేయాలని, విద్యార్థి దశ నుంచే ప్రయోగాలు చేస్తూ సైన్స్ సంబంధిత అంశాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల విద్యాధికారి డి. రాములు, నోడల్ అధికారి విజయ్ కుమార్ జడ్పీహెచ్ఎస్ గొట్టిగ ఖుర్దూ పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పార్వతి దేవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో తులసి రెడ్డి

- తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ తో కలిసి స్వామివారి దర్శనం
- వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన తులసి రెడ్డి

**విశాఖపట్నం,మార్చి 5(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ తులసి రెడ్డితో కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్.. సింహాచల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. బుధవారం సాయంత్రం ఇరువురు నాయకులు సింహాచలం కొండపై చేరుకోగా.. వారికి సాదర స్వాగతం లభించింది. స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కాగా సింహాచలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బి.వి.రామ్ తులసి రెడ్డికి వివరించారు. సింహాచలం లక్ష్మీనరసింహస్వామి ఏడాది పొడవునా ఏడాది చందనంలో దాగి ఉంటారని.. చందన యాత్ర రోజున స్వామి వారి నిజరూప దర్శనం లభిస్తుందన్నారు. ద్వయ రూపాలలో కొలువైయున్న లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటే సర్వత్రా జయం సిద్ధిస్తుందని తెలిపారు.

**ఎప్పుడు కడపకు వెళ్లినా తులసిరెడ్డి ఆతిథ్యం : బి.వి.రామ్**

ఇదిలా ఉండగా రామ్ మాట్లాడుతూ.. తాను ఎప్పుడు కడప పర్యటనకు వెళ్లినా తనకు తులసి రెడ్డి ఆతిథ్యం ఇస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆయనను సింహాచలం లక్ష్మీనరసింహ స్వామిని దర్శనం చేయించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.



# కుంభం పౌండేషన్ ఆద్వర్యంలో కంటి వైద్య శిబిరం




**వలిగొండ,మార్చి 05(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిమిత్తం 150 మంది హాజరై పరీక్షలు చేయించుకోగా,వారిలో 60 మందికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించడంతో, వారికి సర్జరీ నిమిత్తం హైదరాబాదులోని శంకర్ నేత్రాలయానికి పంపించారు.

# తీరిన విద్యుత్తు తీగల సమస్య

## ప్రజాక్షేత్రం పత్రికలో ప్రచురించిన వార్తకు స్పందన.

## హర్షం వ్యక్తం చేసిన రైతన్న.



**బంటారం మార్చి 5(ప్రజాక్షేత్రం):** ప్రజాక్షేత్రం దినపత్రికలో గత నెల 28వ తారీఖు నాడు క్షణక్షణం భయం భయం అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. పొలంలో విద్యుత్ వైర్లు చేతికి అందే ఎత్తులో ఉండడంతో బాధితులు ప్రజాక్షేత్రం రిపోర్టర్ ను ఆశ్రయించగా.. క్షణక్షణం భయం భయం అనే శీర్షికతో ప్రజాక్షేత్రం దినపత్రికలో ప్రచురించిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి పొలంలో ఒక కొత్త స్తంభాన్ని నిర్మించి, విద్యుత్ తీగలను పైకి కట్టారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల నుండి విద్యుత్ తీగల సమస్యతో బాధపడుతూ నిత్యం ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బ్రతికే వాళ్ళం. అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు అంటూ హర్షం వ్యక్తం చేశారు.



క్షణ క్షణం భయం భయం..!

- కర్ర సాయంతో విద్యుత్ సరఫరా.
- బిక్కుబిక్కుమంటున్న రైతు,
- ఏమాత్రం ఏమరుపాటు వహించిన ప్రాణాలకు ప్రమాదం.
- రెండు సంవత్సరాల నుండి స్పందించని విద్యుత్ అధికారులు
- ఆందోళన చెందుతున్న రైతు అంజమ్మ.

**బంట్వారం ఫిబ్రవరి 27 (ప్రజాక్షేత్రం):** బంట్వారం మండల కేంద్రంలోని ఈడ్గి అంజమ్మ సర్వే నెం 236లో గల వ్యవసాయ భూమిలో కరెంటు తీగలు తలకు తగిలే ప్రమాదకర స్థాయిలో వేలడుతూ ఉన్నాయి. దీంతో పొలంలో పనిచేయాలన్న ఆందోళన చెందుతున్నారు. అటూ పక్క వెళ్తే కరెంటు తీగలు తమ తలకి తలిగే విధంగా వేలాడుతూ ఉన్నాయని బిక్కుబిక్కుమంటున్నారు. గత రెండు సంవత్సరాల నుండి విద్యుత్

ఈ సమయంలో చేయకపోతే వర్షాకాలంలో చాలా ఇబ్బంది ఎదురుకోవడం జరుగుతుందని రైతు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వైర్లను ఒక స్తంభం సాయంతో పైకి కట్టాలని రైతు అంజమ్మ విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు.

**ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయంగా ఉంది : రైతు బికపతి**

## కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..!

వార్షిక పరీక్షల నేపథ్యంలో సమయం వృధా చేయవద్దు

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి

గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



**బంట్వారం మార్చి 5(ప్రజాక్షేత్రం):** బంట్వారం మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలలో బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులకు చదువుతోపాటు వినయం విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలని అన్నారు. ఈ క్రమంలో ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, మాట్లాడుతూ.. రాబోయే పదవ తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారు, గుర్తించాలని, అందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి వారిని పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. వెనుకబడిన విషయాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రాథమిక అంశాల నుంచి వారికి బోధించాలని చెప్పారు. ముఖ్యంగా గణితం, సైన్స్, హిందీ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అందులో భాగంగా వారికి మంచి భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించడానికి ప్రయత్నించాలన్నారు. పరీక్షలు రాయడానికి ఇప్పుడున్న గడువు చాలా కీలకమని, దీన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి, డైరెక్టర్ యాదగిరి, కేజీవీబీ ప్రిన్సిపాల్ శైలజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోసారం వెంకటేశం, పలువురు నాయకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మార్చి 5(ప్రజాక్షేత్రం):** కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మామిళ్ళ జానీ యాదవ్

**మునుగోడు,మార్చి 05(ప్రజాక్షేత్రం):** మునుగోడు మండల కేంద్రానికి చెందిన నారపాక ఎల్లమ్మ మృతి చెందగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మామిళ్ళ జాని యాదవ్ ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పందుల శ్రీను,మాజీ వార్డ్ మెంబర్ పందుల నరసింహ,జిట్టగోని సైదులు (పండ్ల బండి),సునీల్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

మొదటిరోజు నలుగురు స్టూడెంట్స్ గైర్హాజరు

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్.

పకడ్బందీగా 144 సెక్షన్ అమలు



**పెద్దేముల్ మార్చి 5(ప్రజాక్షేత్రం):** పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మొదటిరోజు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి.ఏడాది కష్టానికి మంచి ఫలితాన్ని దక్కించుకోవాలని పరితపిస్తూ.. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు తరలివచ్చారు. మొదటిరోజు జనరల్ మరియు ఒకేషనల్ కోర్సుకు సంబంధించి మొత్తం223 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా..219 మంది విద్యార్థులు హాజరై, నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పరీక్షల కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ అన్వర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి రోజు పెద్దేముల్ ప్రభుత్వ కళాశాలలో 4 వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాశారని వెల్లడించారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సజావుగా... ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి గురి కాకుండా పరీక్షలు రాశారని స్పష్టం చేశారు. విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు.. తదితర వసతులు అన్ని పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటు చేశామని అభివర్ణించారు. కాగా మొదటి రోజు సిట్టింగ్ స్క్వాడ్ కూడా రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరు కూడా మాల్ ప్రాక్టీస్కు పాల్పడకుండా చాలా చక్కగా స్వేచ్ఛగా పరీక్షలు రాశారని ఆయన అన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తప్పకుండా సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా ముందస్తుగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్.**

పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని సబ్ కలెక్టర్ సందర్శించారు. ఈ క్రమంలో పరీక్ష పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, చాలా చక్కగా అన్ని ఏర్పాట్లు చేశారని కళాశాల సిబ్బందిని అభినందించారు. ఇక ముందు కూడా పరీక్షలు పూర్తయ్యేంతవరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**తమకు సహకరించిన అన్ని శాఖల వారికి ధన్యవాదాలు..**

పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ అన్వర్ పెద్దేముల్ ప్రభుత్వ కళాశాలలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థుల రక్షణ కోసం, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, 144 సెక్షన్ ను పకడ్బందీగా అమలు చేసి విద్యార్థులకు, కళాశాలకు సహకరించిన పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి, మరియు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే చికిత్స చేయడం కోసం తమ వంతు సహకారంగా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకుని సహకరించిన వైద్య సిబ్బందికి, అదేవిధంగా ఇన్విజిలేటర్ కోసం పది మంది ఉపాధ్యాయులను కళాశాలకు ఏర్పాటుచేసిన ఎంఈఓ నర్సింగ్ రావు తదితర శాఖల అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అనుమతి రెండుకు.. నిర్మిస్తోంది ఐదు

అక్రమ నిర్మాణాలకు అడ్డు ఎవరు?

అక్రమ నిర్మాణాలు

అయినా కూల్చివేతలు లేవు.

నోటీసులు కాసుల కోసమేనా?

పత్తాలేని షాబాద్ మండల

టౌన్ ప్లానింగ్ టీం.




**షాబాద్, మార్చి 05(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం హైతాబాద్ టౌన్ అక్రమం, అనధికారిక, అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరందుకున్నాయి. బ్యాంకుల ద్వారా రుణాలు పొందే వారు తప్ప మిగతా వారు మాత్రం అనుమతుల కోసం ముందుకు రావడం లేదు. నాలుగైదు నెలలుగా ఇలాంటివి పెరిగిపోతున్నాయని ఆయా ప్రాంతవాసుల నుంచి ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు సహించబోమని అధికారులు చెబుతున్నా ప్రజాప్రతినిధులు మాత్రం ఓట్లు ఎక్కడ కోల్పోతామో అన్న ఉద్దేశంతో కూల్చివేతల జోలికి వెళ్ల నివ్వడం లేదు.అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల సంఖ్య పెరిగిపోతోంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాల జోరు కనిపిస్తోంది. వీటికి తోడు పెంట్ హౌజ్ లు విరివిగా నిర్మించుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. హైతాబాద్ కార్యదర్శి తెలిపిన వివరాల వరకు జి ప్లేస్ టూ కి మాత్రమే అనుమతులు ఇచ్చాము వాళ్ళు జి ప్లస్ ఫైవ్ ఎత్తుకు కట్టారు నోటీసులు జారీ చేశాము అని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా వాళ్లు పట్టించుకోవడంలేదని కార్యదర్శి తెలుపుతున్నారు.. దీనిపై షాబాద్ మండల టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల కనుసైగలోని ఇవన్నీ జరుగుతున్నాయా! నోటీసులు కాసుల కోసమేనా! అక్రమ నిర్మాణాలను అని తెలిసి కూడా చూసి కూడా చూడనట్టు ఉంటున్న అధికారులు అని ఆరోపణలు.

**నోటీసులు కాసుల కోసమేనా?**

నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అక్రమంగా పెద్ద భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదు. నోటీసులు జారీ చేశామంటున్న కార్యదర్శి నోటీసులు కాసుల కోసమేనా?.. సామాన్యులు, మధ్యతరగతి వారు నిర్మిస్తున్న చిన్న చిన్న నిర్మాణాలపై షాబాద్ మండల టౌన్ ప్లాన్ అధికారులు ప్రతాపం చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అందినకాడికి దండుకుని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.ఈ సర్కిల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టవద్దంటూ న్యాయ స్థానం ఆదేశాలు అమలులో ఉన్నా.. అక్రమ నిర్మాణాలు మాత్రం యథావిధిగా సాగుతున్నాయి.అడ్డుకోవాల్సిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఎసీపీ,టీపీఎస్, చైన్ మెన్ లు కలెక్షన్లపైనే దృష్టి సారించారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలకు కొంత మంది రాజకీయ నేతలు అండగా నిలుస్తుండడంతో చర్యలు తీసుకునేందుకు సిబ్బంది జంకుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**ఆన్లైన్ అనుమతుల వలనే పెరుగుతున్నాయా?**

ఆన్లైన్లో అనుమతి విధానం అమల్లోకి వచ్చాక నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారులపై తీవ్ర ఒత్తిడి లేదా కోర్టు ఉత్తర్వులు వస్తే తప్ప కూల్చివేతల వైపు వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే నిర్మాణాలు తొలగిస్తున్నామని చెబుతున్నారు. అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు? గ్రామ కార్యదర్శి వచ్చి చూసినప్పుడు అక్రమ నిర్మాణాన్ని ఆపేసామని నామమాత్రంగా చెప్పి తర్వాత మళ్లీ కట్టడాలను ప్రారంభిస్తున్నారు అని ఆరోపణలు. డబ్బులు ఉన్న వారికే నా ప్రభుత్వం పని చేసేది మాలాంటి పేద ప్రజలకు ఎటువంటి న్యాయం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే ఒక పేద ప్రజలు అనుమతులు లేకుండా కడితే అప్పటికప్పుడే వచ్చి కూల్చివేస్తారు. మరి ఇక్కడ జరుగుతున్న అక్రమాలను మీ కంటికి కనిపించడం లేదా అధికారులను ప్రశ్నిస్తున్న స్థానికులు.

## ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని వెంటనే పట్టాలున్న లబ్ధిదారులకు అప్పగించాలి

నాంపల్లి చంద్రమౌళి సిపిఎం మండల కార్యదర్శి



**నాంపల్లి,మార్చి 05(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న 1999 సంవత్సరంలో ప్రభుత్వ భూమిని సేకరించి ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి ఇండ్ల స్థలాలు అప్పగించిందన్నారు.ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చి 25 సంవత్సరాలు అయ్యింది.ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమి లో గత ప్రభుత్వం అట్టి భూమిలో రైతు వేదిక,పల్లె ప్రకృతి వనము కట్టి పేదలకు అన్యాయం చేసిందని అన్నారు.ఈరోజు నాంపల్లి మండలం గట్లమల్లేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 6,7, లో 1999 సంవత్సరం లో కేటాయించిన పేదల ఇంటి స్థలాల కోసం కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాల భూమిని పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గతంలో 82 మంది పేదలకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలము భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో అట్టి భూమిలో గుడిసెలు వేయించి పేదలతో నివాసముండే విధంగా పోరాడుతామని చెప్పి పిలుపునిచ్చారు.పేదలు ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అయినా ఎన్నికల్లో వాగ్దానం చేయడం తప్ప అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. గతంలో ఈ 6,7, సర్వే నెంబర్లు ఉన్న నాలుగు ఎకరాల ఇంటి స్థలాల భూమిని కొంతమంది భూస్వాములు ఆక్రమించాలని చూసినప్పుడు సిపిఎం పార్టీ ముందుండి పోరాడి పోరాడిందని అన్నారు.ఇది అర్హులైన నిరుపేదలకు కేటాయించి ఇంటి స్థలాలు ఇవ్వాలని గతంలో గట్లపల్లిలో పెళ్లి నుండి నాంపల్లి తాసిల్దార్ కార్యాలయం వరకు సిపిఎం పార్టీ పాదయాత్ర నిర్వహించిందని,ఈ సందర్భంగా ఆయన అన్నారు పలుమార్లు ఎమ్మార్వో కి దేవరకొండ ఆర్డిఓ కి,కలెక్టర్ కి పలుమార్లు వినతి పత్రాలు ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.ఇప్పటికైనా జిల్లలో అనేక గ్రామాలలో ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిందని, కొంత ప్రభుత్వ భూమిని సేకరించి పేదలకు పంపిణి చేసినప్పటికి నేటికీ పేదలకు అప్పగించక పోవడం అన్యాయం అన్నారు.ఈ నెల అంతా ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు అయిన తెలిపారు.ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు అధిక సంఖ్యలో పేదలు పాల్గొని తమ డిమాండ్ నెరవేర్చవరకు పోరాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య,గడ్డం గురుమూర్తి,జడ వెంకటయ్య ఇరిగి శీను కురుపాటి నిరంజన్ జడ లింగయ్య గడ్డం వెళ్లే తుర్పాటి సైదులు కోటేష్ శంకర్ పర్వతాలు ధనమ్మ శ్రీశైలం యాదయ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు మహా ప్రదర్శన ర్యాలీ



**ఖమ్మం మార్చి 05 (ప్రజాక్షేత్రం):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీనీ పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ డప్పు మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సభ జరిగింది. సభా అధ్యక్షత మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ వహించగా ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఏబిసిడి లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎమ్మెల్యే లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి మండలం కేతపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నాంపల్లి,మార్చి 05(ప్రజాక్షేత్రం):** నాంపల్లి మండలం కేతపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజు విద్యార్థులు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ ఉత్సవంలో సీఎంగా వడ్లకొండ మణికంఠ, ఎమ్మెల్యేగా పగిళ్ల లోకేష్, కలెక్టర్గా పగిళ్ల సాకేత్, హెడ్మాస్టర్ గా ఉగ్గపల్లి శ్రావణి తదితరులు ఇతర గల పాత్రలు పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి సైదులు,ఉపాధ్యాయులు ఫాతిమా,గాదెపాక వేలాద్రి పాల్గొన్నారు.

## పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపుపై సంబరాలు

**నాంపల్లి,మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు అఖండ మెజారిటీతో గెలిచినందున పి ఆర్ టి యు టి ఎస్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.శ్రీపాల్ రెడ్డి గారిని గెలిపించిన ఉపాధ్యాయ,అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసి,మిఠాయిలు పంపిణి చేశారు.రాబోయే రోజుల్లో ఉద్యోగ,ఉపాధ్యాయ,అధ్యాపకుల సమస్యలు అన్ని శ్రీపాల్ రెడ్డి గారు పరిష్కరిస్తారని పి ఆర్ టి యు టి ఎస్ నాంపల్లి మండల రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులు రఘువర్ధన్ రావు, బాలాజి,యుగేందర్,అరుణ్ కుమార్,కిరణ్ కుమార్,వెంకటయ్య,శ్రీధర్ రెడ్డి,ఇనాశమ్మ, సైదులు,యాదగిరి తదితరులు తెలియజేశారు.



# శ్రీ శ్రీ శ్రీ ఏకశిలా చలిదోన లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) తుంగపాడుగౌరారం మార్చి 9 నుండి 13 వరకు



**నాంపల్లి,మార్చి 05(ప్రజాక్షేత్రం):** నల్లగొండ జిల్లా నాంపల్లి మడలంలోని తుంగపాటి గౌరారం సహజ సిద్ధమైన ప్రకృతితో కూడిన పర్వత శ్రేణి పై సహజ సిద్ధముగా వెలిసిన, భక్తుల కోర్కెలను తీర్చే కలియుగ దైవం శ్రీ చలిదోన లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు మార్చి 9 న స్వామి వారి కళ్యాణం 12 బుధవారం ఉదయం 6 గంటలకు రథోత్సవం 13 వరకు అత్యంత వైభవంగా జరుగుతాయని దేవాలయ కమిటి చైర్మన్ ఒట్టికోటి రవి తెలిపారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ ఏకశిలా చలిదోన లక్ష్మీ నరసింహస్వామి కార్యనిర్వాహణాధికారి జయరామయ్య ఆదేశాల మేరకు సోమవారం ఆలయ కళ్యాణ మండపంలో కొబ్బరికాయల వేలం పాటలు నిర్వహించారు. కొబ్బరికాయల వేలం పాటలో అనేక మంది పాల్గొనగా తుంగపహాడ్ గ్రామానికి చెందని వ్యక్తి ఐదు లక్షల 85వేల రూపాయలకు వేలం పాడి కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. తలనీలాల వేలం పాట కోసం నాయి బ్రాహ్మణులు ముందు వచ్చి తలనీలాలు తీయడానికి సరైన వసతి సౌకర్యం లేదని, రెండు సంవత్సరాల పాటు దేవాదాయ ధర్మదాయ శాఖ వారు వేలం పాట వేయకుండా తమకు అప్పగిస్తే అవసరమైన గదులు నిర్మించి రెండు సంవత్సరాల పాటు తల నీలాలు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం దేవాలయానికి అట్టి గదులను అప్పగిస్తామని ముందుకు రావడంతో చైర్మన్ వట్టికోటి రవితో పాటు దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారి, గ్రామాల పెద్దలు అందుకు అంగీకారం తెలిపారు. ఆలయ బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండడంతో ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయడానికి, వాహనాలు పార్కింగ్ చేయడానికి కంప చెట్లను తొలగించడం, చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్దమనుషుల సమక్షంలో చర్యలు తీసుకుంటున్నామని కమిటీ చైర్మన్ ఒట్టికోటి రవి తెలిపారు. వేలం పాట కార్యక్రమం సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వాహణాధికారి జయరామయ్య, అకౌంటెంట్ చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, టిపి గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతాల కొండలా యాదవ్, శాలివాహన కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి భిక్షం, టిపి గౌరారం మాజీ ఉపసర్పంచ్ ముమ్మడి కృష్ణారెడ్డి,నేతల శ్రీశైలం,నేతల జంగయ్య,రెండు గ్రామాల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా.



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

**వనపర్తి ప్రతినిధి మార్చి 05(ప్రజాక్షేత్రం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శ డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యపై కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీ ప్రజలు మంచినీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వేసవికాలం రావడంతో కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బోర్లు వేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు, బోర్ల ద్వారా వాడుకుంటున్న నీళ్ల గురించి కాలనీకి వెళ్లి విచారణ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో మంచినీటి సమస్య రాకుండా చూస్తానని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు ఫోన్లో సంప్రదించగా గురువారం కాలనీకి వచ్చి మంచినీటి సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, తిరుపతి, జమ్మూ, సాయిలీల, బలరాం వెంకటేష్, విష్ణు సాగర్, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండా దండ.. మేఘన్న అభయ హస్తం.



## ఆయువు విడిచిన నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఆర్థిక చేయుత.

### ప్రతిరోజు 10 నుంచి 15 మంది బాధితులకు సాయం.

**వనపర్తి ప్రతినిధి మార్చి 05(ప్రజాక్షేత్రం):** జన జీవితంలో ప్రమాదాల బారిన పడినవారికి అండగా ధైర్యం చెప్పేవారు.. ఓదార్చేవారు లేకపోతే ప్రమాద బాధితుడికి గుండె బరువెక్కి పోతుంది. ఆపద, ప్రమాద సమయంలో ఓ చిన్న ఓదార్పు ఇరుగుపొరుగు వారి నుంచి వస్తేనే లోలోపల తెలియని ధైర్యం కనిపిస్తుంది. అలాంటిది అనుకోకుండా, అకస్మాత్తుగా అనారోగ్యంతో ప్రమాదాల కారణంగా మృత్యువాత పడుతున్న పేదలకు ఎమ్మెల్యే మేఘన్న అభయహస్తం అండగా నిలుస్తోంది. కుటుంబాన్ని నడిపించే యజమాని అయినా కుటుంబానికి ఎదిగి వచ్చిన పిల్లలైనా వారిపైనే ఆశలు పెట్టుకున్న కుటుంబ సభ్యులు ఎవరైనా ఏ కారణం చేత తుది శ్వాస విడుస్తున్న వారికి ఓదార్పు ఇచ్చేందుకు ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే మేఘారెడ్డి బాధితులకు ఐదు నుంచి పది వేలు ఇచ్చే ఆర్థిక చేయూతకు పూనుకున్నారు. ఎందరో నిరుపేదలకు రెక్కాడితే డొక్కాడని వారికి మేఘన్న అభయ హస్తం చేదోడు వాదోడుగా నిలుస్తుండడంతో దుఃఖితులైన కుటుంబాల్లో చిరు దీపంలా ఎమ్మెల్యే మేఘన్న అభయ హస్తం నిలుస్తోంది. రోజుకు సగటున 10 నుంచి 15 వరకు మేఘన్న అభయ హస్తంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా బాధితులకు సాయం అందిస్తున్నారు. ఉదాహరణకు ఒక్కరోజు పదిమంది బాధితులకు సహాయం అందిస్తే 50,000 ఖర్చు అవుతోంది. ఈ లెక్కన రోజుకే 10 మంది అని కచ్చితంగా లెక్కలేసుకుంటే నెలకు 15 లక్షలు అవుతోంది. ఇదే లెక్కన ఏడాదికి ఒక కోటి 80 లక్షలు అవుతోంది. ఇలా ప్రతినిత్యం వివిధ గ్రామాల్లో తుది శ్వాస విడిచిన వారి లెక్క కడితే అభయ హస్తానికి ఎమ్మెల్యే ఏడాదికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తేటతెల్లమవుతుంది. ఇప్పటివరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాల ద్వారా ఒక్క ఏడాది కాలంలోనే సుమారు మూడు, నాలుగు కోట్ల వరకు అభయ హస్తం ద్వారా ఖర్చయినట్లు ప్రాథమిక అంచనాలు వేస్తూ ఆధారాలతో చెబుతున్నారు. ప్రతిరోజు అభయ హస్తం సాయం చూసేందుకు చిన్నదిగా అనిపించినా దాని వెనుక ఉన్న ఖర్చు కోట్లకు దాటుతున్నా ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజల కోసం ఆశలను నిలబెట్టేలా ముందుకు సాగుతూ ఉండడం గమనార్హం.

# పసి బాలుడి వేదనకు స్పందించిన పోలీసు హృదయం

## సవతి తల్లి వేధింపులతో పోలీసులను ఆశ్రయించిన బాలుడు




**వనపర్తి ప్రతినిధి మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఓ పసి బాలుడి వేదనను పోలీసు హృదయం ప్రేమతో ఆదరించి అక్కున చేర్చుకున్న ఘటన వనపర్తి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. సవతి తల్లి పెట్టే బాధలను మనసు నుండి బయటికి రానీయకుండా భరిస్తున్న ఒక బాలుడిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అతని భద్రతకు భరోసా కల్పించారు. వివరాలలోకి వెళితే.... పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ వనితలకు 9 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. బాలుడి తల్లి వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవంతంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేశారు. పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలుడిని బాగానే చూసుకునేది. కాలం గడిచేకొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించి చీటికీ మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్రహింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలకు తొడలకు పెట్టింది. ఆ విషయం ఆ బాలుడు తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు. మంగళవారం బాలుడిని అకారణంగా ఆమె చితకబాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుడిని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నాడు.ఆ అబ్బాయికి సంబంధించిన వృత్తాంతమంతా రామచంద్రయ్య ఎస్పీ రావుల గిరిధర్ కు వివరించాడు. దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊరడించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాసగృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైనా తర్వాత అతని ద్వారా జరిగిన సమాచారమంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను, ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఆయన చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధికారి, బాలల పరిరక్షణ అధికారి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను, చిత్రహింసల వివరాలను సేకరించాలని వారికి సూచించారు. వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలుడు భయం వీడేందుకు చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

# సింహాద్రి యాదవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్.



**ఖమ్మం మార్చి 05(ప్రజాక్షేత్రం):** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ 52వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మరియు యాదవ సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. పాల్గొన్న ప్రతివారికి చిత్తారి సింహాద్రి కృతజ్ఞతలు తెలియజేసి, కీర్తిశేషులు అన్నగారు చిత్తారు శ్రీహరి ఆశీస్సులతో అందరి అభినందనలతో ఇంత ఆనందంగా గడుపుతున్నానని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, బండారు ప్రభాకర్, పుచ్చకాయల కృష్ణ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీను, తెల్లబోయిన రమణ మొరిమేకల కోటయ్య, వాకదాని కోటేశ్వరరావు, పొదిల సతీష్, మెడిదల మల్లేష్ కనక బండి విజయ లక్ష్మి హనుమకొండ రమేష్, లాయర్ శ్రీను, తోడేటి లింగరాజు, అడపా పుల్లారావు,బి ఎన్. దేవరాజు, తాళ్లూరు చలపతి ఎస్.కె రంజాన్, పసలపూడి రమేష్, కన్నెబోయిన రవి, బానోత్ సుధాకర్, చిత్తారు విశ్వనాథం, తుప్పా తి రవి, వేముల శ్రీను, గోసు రవి రామాచారి, మంద సంజీవరావు. సుందరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్సిస్ హాస్పిటల్ లో అరుదైనా చికిత్స





## అరుదైనా నరాల వ్యాధికి విజయవంతంగా చికిత్స

## ప్రాక్సిస్ హాస్పిటల్ డా. రాజేంద్ర ప్రసాద్ ఘనత

**గండిపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** గండిపేట మండలంలోని హైదర్షకోట్ మున్సిపల్ పరుధిలోని ప్రాక్సిస్ హాస్పిటల్ లో అరుదైనా నరాల చికిత్స జరిగింది. ఖమ్మం జిల్లాకు చెందిన వి. విజయ (40) గిల్లియన్‌బారే సిండ్రోమ్ (జిబిఎస్) అనే అరుదైన నరాల వ్యాధితో బాధపడుతూ, సరైన చికిత్స కోసం చాలా కష్టాలు అనుభవించారు. ఖమ్మంలో దాదాపు మూడు హాస్పిటల్స్‌లో చికిత్స తీసుకున్నప్పటికీ, ఆరోగ్యం మెరుగుపడలేదు. దీంతో హైదరాబాద్ నగరంలోని గాంధీ హాస్పిటల్, నిమ్స్ కు రిఫర్ చేయబడ్డారు, కానీ అక్కడ కూడా చికిత్సలో ఎటువంటి మెరుగైన స్పందన లేకపోవడంతో నిరాశ చెందారు. ఈ సమయంలో హైదరాబాద్, హైదర్‌షాకోట్ లోని ప్రాక్సిస్ హాస్పిటల్ గురించి తెలుసుకొని, అక్కడ ప్రసిద్ధ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ను సంప్రదించారు. ఆయన చేసిన ప్రత్యేక చికిత్స వలన కేవలం 5 రోజుల్లోనే విజయ ఆరోగ్యం పూర్తిగా మెరుగైంది. పేషెంట్ విజయ తన అనుభవాన్ని తెలియజేస్తూ ఎన్ని హాస్పిటల్స్ తిరిగినా తనకు ఎక్కడ కూడా సరైన చికిత్స అందలేదు. కానీ ప్రాక్సిస్ హాస్పిటల్ మరియు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ శ్రద్ధ, అనుభవం వల్ల నేను కొద్ది రోజుల్లోనే పూర్తిగా కోలుకున్నాను. ఇప్పుడు నేను ఎంతో ఆనందంగా, ఆరోగ్యంగా ఉన్నాను. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రాక్సిస్ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్యం, నిపుణులైన వైద్యులు, మరియు రోగి కేంద్రిత వైద్యం ద్వారా, అనేక మందికి ఆశను అందిస్తోంది. విజయ వంటి రోగుల విజయగాధలకు ప్రాక్సిస్ హాస్పిటల్ వైద్య సేవలకు నిదర్శనంగా నిలుస్తాయి.

# భాదిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సండ్ర.



**ఖమ్మం మార్చి 05(ప్రజాక్షేత్రం):** ఎడవల్లి గ్రామంలో సీనియర్ పార్టీ నాయకులు శెట్టి వీరయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో పార్టీ సానుభూతిపరుడు మొండితోక శ్రీను మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన సామేనేని నాగమణి కుటుంబాన్ని వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, నాయకులు బంక మల్లయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్, ముత్యాల వెంకటప్పారవు, చెరుకుపల్లి బిక్షం, మల్లేపల్లి శంకర్, వీరనారాయణ, నాయిని వెంకటేశ్వర్లు, పోటు ప్రసాదు, సంజీవరెడ్డి, జగన్నాథం తదితరులు ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్ కు కార్మిక బాంధవుడు,మాజీ ఎమ్మెల్యే 'నీతిపూడి గణపతిరావు సేవా పురస్కారం'

## మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల 30న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో ప్రధానం




**విశాఖపట్నం,మార్చి 5(ప్రజాక్షేత్రం):** కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకొని వచ్చే నెల 30న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం బీమాల వెంకటేశ్వరావు కాంప్లెక్స్ నందు మమత స్వచ్చంద సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవా మూర్తులను సత్కరించమన్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కోరుకొండ జాన్ తెలిపారు. అందులో భాగంగా పత్రికా రంగంలో గత మూడు దశాబ్దాలుగా నిస్వార్థ సేవలు అందిస్తున్న విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావును కార్మిక బాంధవుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నగరం నియోజకవర్గ శాసనసభ్యునిగా పేద ప్రజలకు కార్మిక సోదరులకు అండగా నిలచిన దివంగత నీతిపూడి గణపతిరావు పేరిట నీతిపూడి గణపతి రావు సేవా పురస్కారంనకు ఎంపిక చేసినట్లు డా.కోరుకొండ జాన్ ప్రకటించారు.

# మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం



**దమ్మపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో మేము సైతం ఫౌండేషన్ సహకారంతో మరియు డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకు వారి ఆధ్వర్యంలో బుధవారం దమ్మపేటలో ప్రమాదవశాస్తూ ఎలక్ట్రికల్ షాక్ తో మరణించిన రంగు కోకిల (28) వారి కుటుంబ సభ్యుల సహకారంతో నేత్రదానం చేయడం జరిగినది. నేత్రదానం చేయండి మరొకరీ జీవితంలో వెలుగులు నింపండి దురదృష్టవశాస్తూ ఎవరైనా మరణిస్తే మాకు సమాచారం అందించగలరు..9542823871, 6300632647 మేము సైతం ఫౌండేషన్ దమ్మపేట

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**దమ్మపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. బట్టల ఇస్త్రీ చేస్తుండగా కోకిల(28) అనే మహిళ కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది.హుటాహుటిన చికిత్స కోసం సత్తుపల్లి ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. దీనితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...!

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి

ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి

ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి



**ఖమ్మం మార్చి 05(ప్రజాక్షేత్రం):**

పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

## ప్రజలపై పెట్టుబడులు

నైపుణ్యాభివృద్ధి దేశానికి పునాది రాళ్లు

ఉద్యోగాల సృష్టి, ఆవిష్కరణలకు ప్రోత్సాహం

పరిశ్రమలు, వైద్య రంగాలు ఎంతో కీలకం

ఆర్థిక వ్యవస్థ పురోగమించేలా అడుగులేద్దాం

సంబంధిత భాగస్వాములు ముందుకు కదలాలి

పెట్టుబడిదారులకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు



**న్యూఢిల్లీ, మార్చి 5(ప్రజాక్షేత్రం):** నైపుణ్యాల పెంపు, ప్రతిభకు పదును, ఉద్యోగాల సృష్టి, ఆవిష్కరణలకు ప్రోత్సాహాల ద్వారా ఆర్థిక వ్యవస్థ పురోగమించేలా దేశ ప్రజలపై పెట్టుబడులు పెట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆర్థిక వ్యవస్థ విజయవంతంగా ముందుకు సాగడానికి ముఖ్యమైన భాగస్వాములు అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన నేపథ్యంలో ఉపాధి అంశంపై నిర్వహించిన వెబినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రం ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటివరకు 3 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చిందని మోదీ చెప్పారు. 1,000 ఐటీఐలను ఆధునికీకరించాలని, 5 ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. సామర్థ్యాల పెంపొందించడం, ప్రతిభకు సానపెట్టడం దేశాభివృద్ధికి పునాది రాళ్లుగా పనిచేస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ తదుపరి దశాభివృద్ధిలో ఈ రంగాల్లో ఎక్కువ పెట్టుబడులు అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలపై పెట్టుబడి విషయంలో విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధి ఈ మూడు మూలస్థంభాలు లాంటివని ఆయన పేర్కొన్నారు. దేశ విద్యా వ్యవస్థ పరివర్తన చెందుతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ**

ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని, దేశ జీడీపీ ప్రస్తుతం 3.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 5 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, 20152025 మధ్యకాలంలో భారత ఆర్థిక వ్యవస్థ 66 శాతం వృద్ధి చెందిందని ఆయన తెలిపారు. ''భారత్ ప్రస్తుతం 3.8 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉంది. త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. యువతకు కొత్త ఉపాధి అవకాశాలు, ఆచరణాత్మక నైపుణ్యాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'పీఎం ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రారంభించింది. వ్యాపార భాగస్వాములు చురుకుగా ఈ పథకంలో భాగస్వాములవుతున్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. పర్యాటక రంగానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ నిర్ణయించింది. పరిశ్రమలు, వైద్య రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఉద్యోగాలు సృష్టించడానికి మెడికల్ టూరిజం కూడా చాలా కీలకం. ఈ ఏడాది బడ్జెట్‌లో 10,000 అదనపు మెడికల్ సీట్లను ప్రకటించాం. వచ్చే 5 ఏళ్లలో వైద్య రంగంలో 75,000 సీట్లు జోడించాలనే లక్ష్యంతో ఉన్నాం. అధిక జనాభాకు అనుగుణంగా ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ చాలా ముఖ్యం. అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు లక్ష కోట్ల రూపాయలు కేటాయించాలని నిర్ణయించాం. ప్రైవేట్ రంగం, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పరిశ్రమ ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణపై దృష్టి పెట్టాలి. ఏఐ టెక్నాలజీ ఆర్థిక వ్యవస్థకు లక్షల కోట్లను అందించగలదు. ఈ దిశలో బడ్జెట్‌లో ఏఐ ఆధారిత విద్య, పరిశోధనలకు రూ.500 కోట్లు కేటాయించాం'' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## ప్రభుత్వ భవనాలు ఆక్రమణ - గిరిజనులు పేరుమీద నాన్ ట్రైబ్స్ వాటిలోనే వ్యాపారాలు

ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న పట్టించుకోని అధికార యంత్రాంగం




**అల్లూరి జిల్లా హుకుంపేట, మార్చి 5(ప్రజాక్షేత్రం):** అల్లూరి జిల్లా హుకుంపేట ప్రధాన కేంద్రంలో అనేక ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రభుత్వ భవనాలను దర్జాగా ఆక్రమణ చేసి ఆ భవనాల్లోనే వ్యాపారాలు చేస్తున్నారు. నూతన జిల్లా ఏర్పడిన తర్వాత పలు ప్రభుత్వ శాఖలు ప్రభుత్వ భవనాలు లేక ప్రైవేటు భవనాలు అద్దెలకు తీసుకొని విధులు నిర్వహిస్తుంటే కొంతమంది అధికార బలంతో మరి కొంతమంది రాజకీయ బలంతో ప్రభుత్వ భవనాలు ఆక్రమించి నివాసం ఉండడమే కాకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు, ముఖ్యమైన విషయం ఏమిటంటే గత కొన్ని సంవత్సరాలుగా నాన్ ట్రైబ్స్ బినామీలు పేరు మీద అక్రమ భవనాలు నిర్మిస్తూ 1/70 చట్టం తుంగ్గలోకి తొక్కుతున్న విషయం అధికారులకి కూడా తెలుసు అడ్డుకట్ట వేయడంలో తూతూ మంత్రంగా అధికారులు వ్యవహరిస్తున్నారు అనే విషయం కూడా తెలిసిందే దానికి నిదర్శనం హుకుంపేటలో ఎన్నో ఘటనలు ఉన్నాయి.ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ శాఖ భవనాలు కూడా అదే నాన్ ట్రైబ్స్ ఈ ప్రభుత్వ భవనాలు కూడా గిరిజనులు పేర్లు మీద వాడుకోవడం నిజంగా అద్భుతమనే చెప్పాలి. హుకుంపేటలో ప్రభుత్వ భవనాలు సంబంధించి ఇంచుమించు అన్ని ప్రభుత్వ శాఖ భవనాలు కూడా ఆక్రమణ చేసి వ్యాపారాలు చేస్తున్నారు.గతంలో పలు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసినప్పుడు సంబంధిత అధికారులు ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకొని స్వాధీనం చేసుకుంటామని అధికారులు మాటలు గారడీ హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వ కార్యచరణ నిర్వహించుకునేందుకు భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు దీనివలన ఎంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది కనుక ప్రభుత్వ భవనాలు కబ్జా చేసి వాటిలో వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని స్వాధీనం చేసుకొని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూద్దాము అనే అధికారులు లేకపోవడం విడ్డూరంగా ఉంది. హుకుంపేటలో ప్రభుత్వ భవనాలు ఆక్రమణ చేసిన వారిపై నేరుగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు పలు గిరిజన సంఘాలు నాయకులు రంగం సిద్ధం చేశారు.మరి ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని ప్రజాధనం కాపాడుతారా లేక గాలికి వదిలేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## కూతురిపై 'కుల'కత్తి

అనంతపురం జిల్లాలో పరువు హత్య

వేరే కులస్తుడితో యువతి ప్రేమాయణం

మందలించినా మనసు మార్చుకోని వైనం

పరువు పోతుందని కడతేర్చిన తండ్రి

**కుప్పం, మార్చి 5(ప్రజాక్షేత్రం):** అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు మనసుపడ్డ వ్యక్తి కులం తమ సామాజిక కాకపోవడం ఓ తండ్రిని ఉన్మాదిగా మార్చింది. తన చేతులతో పెంచిన గారాల పట్టీని కనికరం లేకుండా కడతేర్చే కసాయిగా మార్చింది. అనంతపురం జిల్లా గుంతకల్లులో బుధవారం దారుణం వెలుగుచూసింది. కసాపురం గ్రామానికి చెందిన తుపాకుల రామాంజనేయులు తన చిన్న కూతురు భారతిని (19) హత్య చేశాడు. వేరే కులానికి చెందిన యువకుడిని ప్రేమించడమే ఆమె చేసిన నేరమైంది. ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలియడంతో రామాంజనేయులు తొలుత భారతిని మందలించాడు. అయినప్పటికీ, మాట వినకపోవడంతో ఇంట్లోనే దారుణంగా కొట్టి కడతేర్చాడు. అనంతరం మృతదేహాన్ని గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. అక్కడ పెట్రోల్ పోసి తగలబెట్టాడు. విషయం బయటకు పొక్కడంతో నిందితుడు రామాంజనేయులు మంగళవారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మార్చి 1న ఈ నేరానికి పాల్పడ్డాడని పోలీసులు తేల్చారు. పెట్రోల్ పోసి తగలబెట్టడంతో మృతదేహం దాదాపు పూర్తిగా కాలిపోయింది. దీంతో, కాల్చిన ప్రదేశంలోనే పంచనామా నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

**ప్రేమజంటపై కత్తిదూసిన యువతి తండ్రి**

చిత్తూరు జిల్లా కుప్పంలో బుధవారం దారుణ ఘటన వెలుగు చూసింది. కౌసల్య, చంద్రశేఖర్ అనే యువతి, యువకులు ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లి నచ్చని యువతి తండ్రి కత్తితో నవదంపతులపై దాడి చేశాడు. కౌసల్య, చంద్రశేఖర్ పాటు నలుగురికి గాయాలయ్యాయి. గాయపడ్డ ప్రేమజంటను ఆస్పత్రికి తరలించారు. కౌసల్య, చంద్రశేఖర్ ప్రేమపెళ్లి చేసుకోవడంతోనే తండ్రి కత్తి దాడి చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దిశగా దర్యాప్తు చేస్తున్నారు.




## సీఎన్ రెడ్డి ఆర్థిక సాయం అందజేత



**వలిగొండ,మార్చి 05(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోగారం వెంకటయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్న వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 5000 రూపాయల ఆర్థిక సాయంను ప్రముఖ పారిశ్రామికవేత్త,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిఎన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో బోగారం దాసు,సుధాకర్, మాజీ సర్పంచ్ జినుకుల దానయ్య,జక్కుల రోశయ్య, బుర్ర మల్లేశం,బీజేపీ గ్రామ అధ్యక్షులు ఆవుల బిక్షపతి పాల్గొన్నారు.

## వలిగొండలో రెచ్చిపోతున్న దొంగలు తాళాలు వేసిన ఇండ్లు టార్గెట్



**వలిగొండ,మార్చి 05(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం పరిధిలో తాలం వేసిన ఇంట్లో చోరి ఘటన.వలిగొండ మండలం నాగారంలో వెలుగు చూసింది,ఇంటి యజమాని సత్తయ్య వివరాల ప్రకారం ఆదివారం తాళాలు వేసి బంధువు ఇంటికి వెళ్ళామని అన్నారు. మంగళవారం రోజున స్థానికులు ఇంటి దర్వాజలు తెరిచి ఉన్నాయని తెలిపారు, వచ్చి పరిశీలించగా 1,10,000 రూపాయలు ,తులం బంగారం,45 తులాల వెండి, చోరీకి గురి అయినట్టు పోలీసులకు సమాచారం ఇచ్చాము అన్నారు.పోలీసులు స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబాలకు హామీ ఇచ్చి నెరవేర్చని ఎమ్మెల్యే



**దమ్మపేట మార్చి 05(ప్రజాక్షేత్రం):** దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాస్ లైన్ నాయకులు పందురు వీరబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అన్న , ఏసీ లగ్జరీ కార్లలో తిరగడమేనా లేక ప్రజలకు మంచి చేసేది ఏమైనా ఉందా అని ప్రశ్నిస్తున్నారు. మీరు అధికారం ఉంది కదా అని దానిని దుర్వినియోగపరచకండి. ప్రజలు మీ మీద ఎన్నో ఆశలతో మిమ్మల్ని గెలిపించారు, కానీ మీరు ప్రజల ఆశలు ఏ ఒక్కటి తీర్చలేక పోతున్నారు. పేద కుటుంబాలు నిలువునా నీడ లేక గుడిసెలు వేసుకున్న స్థలాలలో మీ అధికారం చూపించి ప్రజల మీద ఏ మాత్రం జాలి లేకుండా పీకించారు. ఇది ఏమిటి అని ప్రశ్నించే వారిని ముందస్తుగా అరెస్టులు చేయించడం ఇది సబబు కాదు. అయ్యా అంటూ పేద కుటుంబాలు వారి గోడును మీ మీకు విన్నవించుకోవాలని, మీ క్యాంపస్ కు వస్తే వారికి మీ ప్రగల్భాలు చెప్పారు, ఈ ప్రభుత్వం గురించి గొప్పగా చెప్పారు కానీ మీరు చేసిన పని ఏంటి మాకు న్యాయం ఎక్కడ జరిగిందని నిలదీస్తున్నారు. మీ దగ్గరికి వచ్చిన కుటుంబాలకు నేను మీకు అండగా ఉంటా, మీకు ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని లేని పక్షాన నన్ను రోడ్డుమీద నిలబెట్టి అడగండి అన్నారు. కానీ మీ దగ్గర నుంచి ఇంతవరకు ఏ అధికారి వచ్చిన దాఖలు లేవు. మీరు శుభకార్యాలకు, రిబ్బన్ కటింగ్లకు, వెళ్లడం కాదు, పేదవాళ్ల జీవన విధానం ఎలా ఉంటుంది, వాళ్ల పరిస్థితిలు ఏంటి, అని తెలుసుకుని వాళ్లకు మంచి చేయండి, వాళ్లు తిరిగి మళ్లీ మిమ్మల్ని గెలిపిస్తారని మాట్లాడుతూ, సిపిఐ (ఏం ఎల్) మాస్ లైన్ సీనియర్ నాయకులు ఐదుసార్లు ఇల్లందు ఎమ్మెల్యేగా గెలిచి, ఎంతో మంది పేద ప్రజలకు అండగా ఉంటూ, తన జీవన విధాన శైలి నిరాడంబరంగా జీవిస్తున్న నాయకులు, గుమ్మడి నరసయ్యకు (అన్న) మీరు రేవంత్ సర్కారు అపాయింట్మెంట్ ఇవ్వకపోగా రోడ్డు మీద నిలబెట్టారు, మీరు నాయకులను గౌరవించక పోయిన వయసుకైనా గౌరవం ఇవ్వాలి కదా , ఇటువంటి ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేలను ప్రజలు ఎలా నమ్ముతారు, స్థానిక ఓట్ల కోసం ఎలా వెళ్లి అడగగలరని ధ్వజమెత్తారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధి విధానాలు మార్చుకోవాలని లేని పక్షాన మా పోరాటాలు ఆగవని హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశంలో, రొక్కాల అనిల్ కుమార్, జగదీష్, నాగరాజు, నాగమణి, మాధవి, పవిత్ర, రాణి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ లేదా ఇతర ప్రాధాన్యత కలిగిన పోస్టు ఇవ్వాలని చంద్రబాబుకు విజ్ఞప్తి

శారదా పీఠానికి 15 ఎకరాల విలువైన భూమిని కేటాయిస్తే దాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలాగా తెలుగు శక్తి కీలకమైన పోరాటం

ఏకైక రాజధాని అమరావతికి తెలుగు శక్తి పోరాటం చేశా మద్దతు

తెలుగు దేశం సభ్యుడు, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



**విశాఖపట్నం,మార్చి 5(ప్రజాక్షేత్రం):** తాను 2014 నుంచి తెలుగు దేశం పార్టీలో ఉన్నప్పటికీ ఎప్పుడూ కూడా టీడీపి అని చెప్పుకోలేదని.. తెలుగు శక్తి పేరుతో గత వైసీపీ ప్రభుత్వం పై పోరు కొనసాగించానని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. పార్టీలు మారకుండా తెలుగుదేశం పార్టీ పట్ల విధేయతతో పని చేశానని పేర్కొన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కలిశానని తెలిపారు. ఎమ్మెల్సీ లేదా తగిన ప్రాధాన్యత గల స్థానం కేటాయించాలని విజ్ఞప్తి చేశానన్నారు. ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించారని.. ముందు నుంచి కూడా తగిన స్థానం ఇస్తానని చెపుతూనే ఉన్నారని తెలిపారు. టీడీపి కోసం నిరంతరం పోరాటం చేసిన తాను చంద్రబాబు నాయుడు స్టాండింగ్ కు అనుగుణంగానే ఏకైక రాజధాని అమరావతి రాజధాని కోసం పోరాటం చేశానని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే మా నాన్న బి.వి. రామారావు ఆశయం కోసం కృషి చేస్తున్నానని, ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం భీమిలిలో శారదా పీఠానికి 15 ఎకరాల విలువైన భూమిని కేటాయిస్తే దాన్ని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలాగా తెలుగు శక్తి కీలకమైన పోరాటం చేసిందని ఈ సందర్భంగా రామ్ పేర్కొన్నారు. మరోవైపు తెలుగు శక్తి పేరుతో పరోక్షంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగించిన ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం చేశానన్నారు.ఈ క్రమంలోనే తొమ్మిది పాటలను విడుదల చేసి వైసిపి దుర్మార్గాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ తొమ్మిది పాటలలో ఆరు పాటలను చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారన్నారు.

# స్మగ్లింగ్ కేసులో అరెస్ట్

బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చారనే కారణంతో కన్నడ నటి రాన్యా రావ్ అరెస్టు అయ్యారు. దుబాయ్ నుంచి ఆమె తీసుకొచ్చిన దాదాపు 15 కేజీల బంగారాన్ని బెంగళూరు విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాన్యా ఇటీవల తరచూ దుబాయ్ వెళ్లి వస్తుండడంతో ఆమెపై నిఘా పెట్టారు. గత 15 రోజుల్లో 4 సార్లు దుబాయ్ వెళ్లి వచ్చింది రాన్యా. ఎలాంటి అనుమానం రాకుండా. గోల్డ్ బిస్కెట్లను దుస్తుల్లో దాచి, తీసుకొచ్చేవారని డీఆర్ఐ అధికారులు తెలిపారు. ప్రణాళిక ప్రకారం తాజాగా ఆమెను అరెస్ట్ చేశారు.



# చెప్పవలసిన అవసరం లేదు



చాలామంది సెలబ్రిటీలు వారి జీవితాల్లో జరిగే ప్రతి విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటుంటారు. వారు తినే ఆహారం నుంచి ఖాళీ సమయాల్లో ఎలా గడుపుతారన్న అంశం వరకు ప్రతీది వివరిస్తుంటారు. అయితే, యామీ గౌతమ్ మాత్రం తాను ఇందుకు పూర్తి భిన్నమని చెప్పారు. తన వ్యక్తిగత జీవితంలోని ప్రతీ చిన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం లేదన్నారు. "సోషల్ మీడియా గురించి, ప్రస్తుత పరిస్థితుల గురించి నాకు బాగా తెలుసు. నాకూ సోషల్ మీడియా అకౌంట్ ఉంది. నేను అల్పాహారం ఏం చేశాను, జిమ్‌లో ఎలా గాయపడ్డాను.. ఇలాంటి చిన్న చిన్న విషయాలను అందరితో షేర్ చేసుకోను. నేను వ్యక్తిగత విషయాలను బయటకు చెప్పను. అలా పంచుకోవడం నాకు నచ్చదు. అంత అవసరం కూడా లేదని నా అభిప్రాయం అంటున్నారు.

# వంద రోజుల్లో గర్భవతిని చేశాడా?

యంగ్ బ్యూటీ చాందిని చౌదరి, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మూవీ 'సంతాన ప్రాప్తిరస్తు'. ఇక స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్, అభినవ్ గోమతం, జీవన్‌కుమార్, తరుణ్ భాస్కర్, తాగుబోతు రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈచిత్ర టీజర్ విడుదల చేశారు మేకర్స్. ఇక ట్రైలర్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా కనిపిస్తోంది. టీజర్‌ను గమనించినట్లయితే.. వీర్యకణాల సంఖ్య తక్కువగా ఉన్న ఓ యువకుడు తన భార్యను గర్భవతిని చేయడానికి కష్టపడుతున్న కథలా అనిపిస్తోంది. 100 రోజుల్లో గర్భవతిని చేయాలనే కండిషన్ పెట్టగా.. ఆ టైమ్‌లోగా అతడి భార్య గర్భవతి అయిందా లేదా అనే కథాంశంతో తెరకెక్కినట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ టీజర్ సూపర్ ఫన్ అండ్ ఎంటర్‌టైనర్‌గా సోషల్ మీడియాలో దూసుకుపోతుంది.



# కూర్మ నాయకి ఫస్ట్ లుక్



వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న హార్రర్ థ్రిల్లర్ మూవీ 'కూర్మ నాయకి'. ఇక కొత్త దర్శకుడు హర్షవర్ధన్ ఈ సినిమాని డైరెక్ట్ చేస్తున్నారు. అయితే అతను స్టార్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు.. తెలుగుతో పాటు తమిళ్, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేలా సినిమాని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీ నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. నేడు వరలక్ష్మి శరత్ కుమర్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఇక పోస్టర్‌ను గమనించినట్లయితే.. ఎర్రటి చీర కట్టుకుని ఒంటినిండా నగలు పెట్టుకుంది వరలక్ష్మి. అండ్ బ్యాక్ సైడ్‌లో దేవాలయాలు, విచిత్రంగా ఉన్న జంతువు ఫేస్ కనిపిస్తుంది. టోటల్‌గా లుక్ అదిరిపోయింది.

# జైలు ఫీలింగ్ కలిగింది

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'రెట్రో'. ఈ సినిమాను కార్తీక్ సుబ్బరాజ్(Karthik Subbaraj) తెరకెక్కిస్తుండగా. జ్యోతిక, సూర్య కలిసి నిర్మిస్తున్నారు. అయితే ఈ చిత్రానికి సంతోష్ నారాయణ్ (Santosh Narayan)సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. 'రెట్రో' మూవీ మే 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సూర్య షాకింగ్ కామెంట్స్ చేశారు. "చెన్నైలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో 'రెట్రో' కోసం పెద్ద జైలు సెట్ ఏర్పాటు చేశారు. అయితే అందులోనే లైబ్రరీ, వంటగది, అన్నిటినీ ఆర్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు అద్భుతంగా తీర్చిదిద్దారు. అందులో ఐదు రోజులు ఓ పాట షూట్ చేశాం. ఆ ఐదు రోజులు నాకు నిజంగా జైలులో ఉన్నట్లు అనిపించింది." అని చెప్పుకొచ్చారు.

